**ప్రభాతవార్త, విశాఖపట్నం :** రాష్ట్ర ప్రజల చిరకాల స్వప్నం విశాఖ రైల్వేజోన్ నెంవేరే సమయం ఆసన్నమైందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. శుక్రవారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలను ఆయన వెల్లడించారు. విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటు కానున్న దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు ప్రధాని నరేంద్ర మోడీ,సీఎం జగన్మోహన్‌రెడ్డితో కలిసి నవంబర్ 12న శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. దీంతోపాటు పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నారని అన్నారు. నవంబర్ 11, 12 తేదీల్లో విశాఖలో ప్రధాని నరేంద్ర మోడీ పర్యటించనున్నారని తెలిపారు. నెల్లూరు జిల్లాలోని శ్రీదామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ స్టేషన్ 3వ యూనిట్‌ను సీఎం జగన్మోహన్‌రెడ్డి జాతీకి అంకితం చేశారన్నారు. ఈ థర్మల్ పవర్ స్టేషన్‌కు ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్సార్ 2008లో ≫2

## కారుణ్య నియామకాలు

**విజయవాడ,అక్టోబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రొబేషన్ సమయంలో విధి నిర్వహణలో మరణించిన గ్రామ,వార్డు సచివాలయ ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామక అవకాశాలను ప్రభుత్వం కల్పించింది.ఆ మేరకు తీసుకున్న నిర్ణయాన్ని అనుసరించి గ్రామ,వార్డు సచివాలయాల్లో ఉద్యోగుల కుటుంబాలు విధుల్లో ఉండి మరణిస్తే వారి కుటుంబాల్లో ఒక్కరికి ఉద్యోగ అవకాశం అదే విభాగంలో కల్పిస్తోంది.ప్రభుత్వం ఈ తాజా నిర్ణయాన్ని పలు ఉద్యోగ సంఘాల విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకనుగుణంగా ప్రభుత్వం తీసుకుంది. ఇందుకు సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. గ్రామ, వార్డు ≫2

# విఐపి బ్రేక్ దర్శనాల వేళల్లో మార్పు!

● డిసెంబర్ 1 నుంచి అమలు
● శ్రీవాణిబ్రేక్ దర్శనాల భక్తులకు తిరుపతిలోనే వసతి



**తిరుమల, అక్టోబరు 28ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ రోజురోజుకూ రెట్టింపవుతున్న సామాన్యభక్తులకు సత్వరం మరింత సంతృప్తికరంగా సేవలందించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం తీసుకుంటున్న కార్యాచరణలో ఉదయంవేళ విఐపి బ్రేక్ దర్శనాల సమయాన్ని మార్పుచేయడంపై తర్జనభర్జనలు పడుతున్నారు. తొలుత ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు అమలు చేయాలని సూచాయప్రాయంగా నిర్ణయించినా,ఆ సమయంలో కల్యాణోత్సవసేవకు హాజరయ్యే గృహ స్థభక్తులను అనుమతించాల్సి ఉన్నందున అవాంతరాలు ఎదురయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు. దీంతో విఐపి బ్రేక్ దర్శనాలను డిసెంబర్ 1వతేదీ నుంచి ప్రయోగాత్మకంగా ఉదయం 8గంటల నుంచి 10గంటల వరకు అమలుచేయాలని తాజాగా శుక్రవారం టిటిడి పాలకమండలి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఓ ఏవి ధర్మారెడ్డి నిర్ణయించారు. ప్రయోగాత్మకంగా అమలుచేసే ఈ దర్శనాల సమయం ఆచరణలో కూడా మళ్ళీ మార్పులుచేసే అవకాశం లేకపోలేదనే చర్చ కూడా మొదలైంది. ఇప్పటికే తిరుమలకొండకు చేరుకుంటున్న సామాన్యభక్తులు సరాసరి 60వేలమంది నుంచి 70వేలమంది వరకు ఉంటున్నారు. ఇక విఐపి బ్రేక్‌దర్శనాలు (శుక్రవారం మినహాయించి)మిగిలిన రోజుల్లో దాదాపు 2వేల టిక్కెట్లు వరకు ఉంటున్నాయి. విఐపి బ్రేక్‌దర్శనాల సమయంకంటే ముందుగానే తిరుమలకు చేరుకుని గదులు పొంది మరుసటిరోజు మధ్యాహ్నం 12,1గంట ప్రాంతంలో ఖాళీచేస్తుండటంతో సామాన్యభక్తులకు వసతి ఇబ్బందులు ఎదురవుతున్నాయనేది టిటిడి వర్గాల వాదన. ఈ నేపథ్యంలో డిసెంబర్ 1వతేదీ నుంచి ఆన్‌లైన్‌లోగాక ఆఫ్‌లైన్‌లో శ్రీవాణి ట్రస్ట్‌ద్వారా విఐపి బ్రేక్ టిక్కెట్లు పొందనున్న భక్తులకు తిరుపతి మాధవం విశ్రాంతి నిలయం(శ్రీనివాసం ఆవరణలో ఉన్న)లో గదులు కేటాయింపుకు నిర్ణయించారు. అలాగే విఐపి బ్రేక్ దర్శనాల టిక్కెట్లు పొందిన భక్తులు కూడా వీలైనంతవరకు తిరుపతిలోనే ≫2

# విశాఖలో టెన్షన్..టెన్షన్

### పోలీసుల వలయంలో రుషికొండ
### ఎక్కడికక్కడ టిడిపి నేతల అరెస్ట్లు, గృహనిర్బంధాలు
### రుషికొండ నుంచి బీచ్ రోడ్ వైపు వెళ్లే పలు మార్గాలను మూసివేసిన వైనం


శుక్రవారం రుషికొండ వెళ్లే టిడిపి నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త:** విశాఖ నగరంలో శుక్రవారం తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. తెల్లవారునుంచే టీడీపీ నేతలు అరెస్ట్‌లతో పరిస్థితి టెన్షన్ టెన్షన్‌గా మారింది. ఉత్తరాంధ్ర సమస్యలపై పోరుబాట పేరుతో విశాఖ రుషికొండపై అక్రమ నిర్మాణాలపై టిడిపి నిరసనకు పిలుపునిచ్చింది. సందర్శన నిమిత్తం తెలుగుదేశం తలపెట్టిన పోరుబాటపై పోలీసులు కఠిన ఆంక్షలు విధించారు. నేతలెవ్వరూ విశాఖరాకుండా ఉత్తరాంధ్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడే పోలీసులు అడ్డుకున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలను ముందస్తుగానే గృహ నిర్బంధాలు చేశారు. విశాఖలో ఉన్న నాయకుల కదలికలపైనే నిఘా ఉంచి. వారు తమ కనుసన్నల్లోనే ఉండేలా చర్యలు చేపట్టారు. కీలక నేతలు చాలామందిని హౌస్ అరెస్ట్ చేశారు. కొందరిని బలవంతంగా స్టేషన్లకు తరలించారు. పోలీసులతో టిడిపి శ్రేణులు వాగ్వాదానికి దిగాయి. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా కనిపించింది. పోలీసుల చర్యలను నిలదీసిన టీడీపి శ్రేణులు రుషికొండలో తవ్వకాలు, అక్రమ కట్టడాలు, దసపల్లా భూములు, పేదల స్థలాల ఆక్రమణ వంటి అంశాలపై పోరాటం చేస్తున్న తమపై పోలీసులు దాడులు చేయడం ఏంటని టీడీపీ శ్రేణులు పోలీసులను నిలదీశారు. విశాఖలోని మొత్తం ఆరు చోట్ల నిరసనకు టీడీపీ పిలుపునిచ్చింది. దీంతో విశాఖ సహా ఉత్తరాంధ్ర జిల్లాల నాయకులు నిరసనల్లో పాల్గొనకుండా పోలీసులు కఠిన ఆంక్షలు విధించారు. ముందస్తు చర్యల్లో భాగంగా విశాఖలోని తెలుగుదేశం నాయకుల కదలికలపై నిఘా ఉంచారు. ఈ క్రమంలో అప్రమత్తమైన పోలీసులు పలువురు టిడిపి నేతలను హౌస్ అరెస్ట్ చేశారు. టిడిపి పార్టీ కార్యాలయంతో పాటు రుషికొండ వద్ద పోలీసులు భారీగా మోహరించారు. రుషికొండకు వెళ్లేమార్గాల్లో పోలీస్ చెకింగ్‌లు ఏర్పాటు చేశారు. గాయత్రి గీతం విద్యాసంస్థలు సెలవు ప్రకటించారు. విద్యార్థులను కూడా అటు వైపుగా వెళ్లేందుకు పోలీసులు అనుమతి నిరాకరించారు. రుషికొండ నుంచి బీచ్ రోడ్ వైపు వెళ్లే పలు మార్గాలను పూర్తిగా మూసివేశారు. పోలీసుల వల యంలో రుషికొండ..విశాఖలోనిరుషికొండ పోలీసులవలయంలోకి వెళ్లిపోయింది. భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. రుషికొండ బీచ్‌రోడ్‌లో ఎవరిని ≫2

# అక్రమ రిజిస్ట్రేషన్లు రద్దు

### తాళ్లపాక భూకంభకోణం కేసు
### రూ.6కోట్ల 24 రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు తొలగింపు
### విఆర్ఒ సస్పెన్షన్
### అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషా ఆదేశాలు


భూ అక్రమార్కులు అమ్మిన తాళ్లపాకలోని ప్రభుత్వ భూమి ఇదే

**రాజంపేట అర్బన్, అక్టోబరు 28 ప్రభాతవార్త:** అన్నమయ్య జిల్లాలోని పదకవితా పితామహుడు తాళ్లపాక అన్నమాచార్యుని జన్మస్థలి తాళ్లపాకలో 'వార్త' దినపత్రిక వెలుగులోకి తీసుకొచ్చిన భూకుంభకోణంపై జిల్లా అధికార యంత్రాంగం ఉక్కుపాదం మోపింది. అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషా ప్రభుత్వ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన వ్యవహారంలో సీరియస్‌గా స్పందించి అక్రమాలపై విచారణకు ఆదేశించారు. ఓ గ్రామ రెవెన్యూ అధికారిని సస్పెన్షన్ చేశారు. 2.20 ఎకరాల ప్రభుత్వ భూమిని రిజిస్ట్రేషన్ జరిగిన డాక్యుమెంట్‌లను రద్దు చేస్తూ ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం అధికారికంగా రాజంపేట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో తాళ్లపాక భూకుంభకోణంలో అక్రమ రిజిస్ట్రేషన్‌లను రద్దు చేశారు. వివరాల్లోకి వెళితే 'వార్త' దినపత్రికలో సెప్టెంబరు 21న ప్రధాన సంచికలో 'రూ.6 కోట్ల సర్కారీ భూములు స్వాహా, రేణిగుంట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో అక్రమ రిజిస్ట్రేషన్, రాజంపేట కార్యాలయంలో 28 డాక్యుమెంట్‌లు రిజిస్ట్రేషన్, విఆర్ఒ సంతకం ఫోర్జరి' శీర్షికన వార్త వెలువడింది. దీనిపై జిల్లా కలెక్టర్ గిరీషా విచారణకు ఆదేశించారు. రాజంపేట తహశిల్దారు సుబ్రమణ్యంరెడ్డి తాళ్లపాక సర్వేనంబరులోని 1076లో 2.20 ఎకరాల ప్రభుత్వ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన విషయం వాస్తవమేనని జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపారు. వార్త కథనం ఆధారంగా జిల్లా కలెక్టర్ తిరుపతి జిల్లా రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి, రాజంపేట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి ప్రభుత్వ భూమిని రిజిస్ట్రేషన్ చేసిన వ్యవహారంపై నివేదిక తెప్పించుకొన్నారు. రిజిస్ట్రేషన్ సమయంలో కనీస జాగ్రత్తలు తీసుకోకుండా ప్రభుత్వ ఆదేశాలను పరిగణలోకి తీసుకోకుండా రిజిస్ట్రేషన్‌శాఖలో జరిగిన అవకతవకలపై అన్నమయ్య జిల్లా రిజిస్ట్రార్ మునిశంకరయ్యకు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన వ్యవహారంపై నివేదిక పంపాలని ఆదేశించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ గురువారం రాజంపేట తహశిల్దారుకు ప్రభుత్వ భూమిని రిజిస్ట్రేషన్ చేసిన డాక్యుమెంట్‌లను రద్దు చేసేలా రాజంపేట సబ్‌రిజిస్ట్రార్‌ను ఆదేశించారు. ఈ మేరకు రాజంపేట తహశిల్దారు సుబ్రమణ్యంరెడ్డి కలెక్టర్ నివేదికను సబ్‌రిజిస్ట్రార్‌కు అందజేశారు. దీంతో రాజంపేట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసిన ప్రభుత్వ భూమికి సంబంధించిన డాక్యుమెంట్లను రద్దు చేశారు. ఈ విషయాన్ని తహశిల్దారు సుబ్రమణ్యంరెడ్డి వార్తకు ద్రువీకరించారు. కాగా ఈ భూకుంభకోణంలో వార్త దిన పత్రికలో వెలువడిన కథనాల ఆధారంగా షేక్ మౌలానా, షేక్ మస్తాన్, షేక్ మహబూబ్ బాషాలపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాజంపేట రూరల్ పోలీ సులు కేసు నమోదు చేశారు. ప్రభుత్వ భూమిని రిజిస్ట్రేషన్ చేసిన వ్యవహారంలో తాళ్లపాక విఆర్ఓ పీరయ్య ఇచ్చినట్లుగా చెబుతూ రేణిగుంట, రాజంపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అందజేసిన విఆర్ఓ పీరయ్య సర్టిఫికెట్ ఇచ్చినట్లు బయటపడింది.అయితే తన సంతకం ఫోర్జరి చేశారని విఆర్ఓ పీరయ్య రాజం పేట తహశీల్దారుకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. అయితే ≫2

## రాష్ట్రంలో పెరిగిన మెడికల్ పిజి సీట్లు 2లో


శుక్రవారం విశాఖలో జరిగిన ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవంలో పాల్గొన్న కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్

# సుపరిపాలన ద్వారా ప్రజలకు మెరుగైన జీవనం

### ఎన్టీఆర్ శతజయంతి వేడుకల్లో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్
### ఉచిత పథకాల విషయంలో పార్టీలు న్యాయం చేయగలవా? అనేది ప్రజలు ఆలోచించాలి

**విశాఖపట్నం (అల్లిపురం), అక్టోబరు 28, ప్రభాతవార్త:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా స్వర్గీయ నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలసీతారామన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు సంక్షేమం-సుపరిపాలన అనే అంశంపై ఎన్‌టిఆర్ స్మారక ఉపన్యాసం చేశారు. అభివృద్ధిలో ముందెన్నడు వివిధ పథకాలను అమలుచేస్తోందని ఆమె తెలిపారు. కోవిడ్ సమయంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు అటల్ పెన్షన్ యోజన ద్వారా బీమా మొత్తాన్ని అందించగలిగామని అలాగే వివిధ వర్గాల ప్రజలకు కావలసిన రాయితీలు అందించామని తెలిపారు. పాతకాలం నాటి 1500కు పైగా చట్టాలు దుర్వినియోగం కాకుండా రద్దు చేశామన్నారు. కేంద్ర ప్రభుత్వం సుపరిపాలన ద్వారా ప్రజల జీవన స్థితిగతులను మెరుగుపరచడానికి కృషి చేస్తుందని తెలిపారు. ఉచిత పథకాలు రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలో పొందు పరచే సమ యంలో అంత నిధులు ఆ రాష్ట్రం లేదా కేంద్ర ప్రభుత్వం భరించ గలిగే స్థితిలో ఉందా లేక అప్పులతో సంక్షేమ పథకాలు అమలుచేసే ఆలోచన చేస్తోందా ప్రజలు గమనించాలన్నారు. అప్పులకు వడ్డీలు కడుతూ ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పడం సరికాదన్నారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం పన్ను చెల్లింపుదారుల ప్రతి రూపాయిని ఆలోచించి ప్రజాప్రయోజనాలకే ఖర్చు చేస్తుందని తెలిపారు. లోకసత్తా వ్యవస్థాపకుడు జయప్రకాష్‌నారాయణ్ మాట్లాడుతూ స్వర్గీయ నందరమూరి తారకరామారావు దీర్ఘకాలిక ప్రయోజనాలతో నాడు సంక్షేమ పథకాలు అమలు చేసారని ప్రజల భాగస్వామ్యం సాధికారికత ద్వారా పథకాలు విజయవంతం కావాలని భావించేవారని తెలిపారు. నేటి ప్రభుత్వాలు ఓట్లు దండుకోవడానికే సంక్షేమ పథకాలు అప్పుచేసి మరి అమలుచేయడం విచారకరమన్నారు. ప్రభుత్వాలు తాము చేయాల్సిన పనులనుపూర్తిగా మరిచిపోయి వృధా ఖర్చుఎక్కువ చేయడంతోపాటు ప్రజలపై ≫2

వార్త

మనుషులకు ఉన్నట్లే రాజ్యాలకు కూడా శైశవ దశ, యౌవనం, వృద్ధాప్యం, మరణం ఉంటాయి.

-లాండర్

# పెరిగిపోతున్న 'అదృశ్యాలు'!

దేశంలో పెరిగిపోతున్న మిస్సింగ్ కేసులపట్ల సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతుంది. ఈ కేసుల దర్యాప్తులో పోలీసులు అంతగా శ్రద్ధచూపడం లేదనే విమర్శలు కూడా పెల్లు బుకుతున్నాయి. వీటిపై పటిష్టమైన చట్టం లేకపోవడం మరో కారణంగా చెబుతున్నారు. కొన్ని సందర్భాల్లో బాధితులు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారు. పరిస్థితి తీవ్ర తను అర్థం చేసుకున్న దేశంలోని అనేక హైకోర్టులు సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చిన సందర్భాలున్నాయి. కోర్టులు జోక్యం చేసుకున్నప్పుడు పోలీసులు ఆఘ మేఘాలపై ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేయించి తప్పిపోయిన వారిని న్యాయస్థానాల్లో హాజరుపరిచిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఇక ఇటీవల చిన్నపిల్లలు పెద్ద ఎత్తున తప్పిపోతున్నారు. దేశవ్యాప్తంగా ప్రతి ఎనిమిది నిమిషాలకు ఒక చిన్నారి తప్పిపోతున్నట్లు సమాచారం. 2020లో దేశవ్యాప్తంగా దాదాపు లక్షమందికిపైగా చిన్నారులు తప్పిపోయినట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. తెలంగాణలో మూడువేల ఏడువందలకుపైగా అలాగే ఆంధ్రప్రదేశ్‌లో మూడువేల మూడువందల వరకు తప్పిపోయినట్లు జాతీయ నేరగణాంకాల విభాగం లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. పరిస్థితి ఎంతవరకు వచ్చిందంటే ప్రతి మే నెల25న తప్పిపోయిన చిన్నారుల అంతర్జాతీయ దినంగా జరుపుకుంటున్నారు. ఇలా పిల్లలు తప్పిపోవడానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. నగరాలకు వలస వచ్చి పనివెతుక్కోవడంలో పిల్లల భద్రత పట్ల నిరుపేదలు అంతగా శ్రద్ధ చూపలేకపోతున్నారు. మరికొందరు క్లిష్టపరిస్థితుల్లో ఇల్లు విడిచివెళ్లడం, మరికొన్ని సందర్భాల్లో అక్రమ రవాణా దారుల బారినపడడం, అపహరణలు, అల్లర్లు, కుటుంబ కలహాలు తదితర కారణాలతో భయపడి కొందరు పిల్లలు పారిపోతున్నారు. ఇలాంటి వారం దరిని తప్పిపోయిన చిన్నారులుగానే పరిగణిస్తారు. ఇక పిల్లలను అపహరించి అక్రమంగా రవాణా చేసే ముఠాలు కూడా అంతకంతకు పెరిగిపోతున్నాయి. తప్పిపోయిన పిల్లల కేసులకు సంబంధించి ప్రామాణిక, విధివిధానాలు రూపొందించాలని దాదాపు దశాబ్దం క్రితమే సుప్రీంకోర్టు ఆదేశించింది. జువైనల్ జస్టిస్ చట్టం 2015వంటి చట్టాలు బాధిత చిన్నారుల సంరక్షణకు కొంతమేరకు తోడ్పాటు ఇస్తూనే ఉన్నాయి. ప్రభుత్వ పరంగా కూడా ట్రాక్‌చైల్డ్, ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ వంటి ప్రభుత్వ కార్యక్రమాలు తప్పిపోయిన పిల్లల స్థితిగతులు గుర్తించేందుకు శక్తిమేరకు కృషి చేస్తూనే ఉన్నాయి. కొన్ని స్వచ్ఛంద సంస్థలు తప్పిపోయిన పిల్లలను వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చేందుకు ప్రయత్నం చేస్తున్నాయి. పిల్లలను తల్లి దండ్రుల చెంతకు చేర్చేందుకు తెలంగాణ పోలీసులు ప్రత్యేక యాప్‌ను రూపొందించి కృషి చేస్తున్నారు. ఇక చిన్నపిల్లలే కాదు ఎంతోమంది పెద్దలు కూడా ఆకస్మికంగా అదృశ్యమైపోతున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తే ఏమి జరగదని మరొకపక్క నమ్మకం పెరిగిపోతున్నది. ఇది పోలీసులకు ఇబ్బందికరమైన పరిస్థితే. అదృశ్యమైన కుటుంబ సభ్యులు కూడా దేశవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు ఏళ్లతరబడి కళ్లల్లో ఒత్తులు పెట్టుకొని ఎదురు చూస్తున్నాయి. అనారోగ్యంతోనో, ప్రమాదంతోనో లేక ఇతర కారణాలతోనో మరణిస్తే బాధ ఉంటుంది. కానీ కాలం గడిచే కొద్దీ రోజువారీ కార్యక్రమాల్లో నిమగ్నం కావడం, ఇతర పనుల ఒత్తిడిలో ఆ బాధను మరిచిపోతుంటారు. ఆ వ్యక్తిలేని లోటును పూర్తిగా మరిచిపోతారని చెప్పలేం కానీ మృతిచెందిన వ్యక్తులకు సంబంధించిన జ్ఞాపకాలను అప్పుడప్పుడు నెమరవేసుకుంటూనే ఉంటారు. కొన్ని వర్గాల్లో అయితే చనిపోయిన రోజును గుర్తుంచుకొని తిథి లాంటి కార్యక్రమాలు, పిండప్రదానాలు చేస్తుంటారు. ఇక కొందరు పెద్దలు, ప్రముఖులు, నాయకులు తదితరులు అయితే వర్థంతి కార్యక్రమాల పేరుతో సభలు, సమావేశాలు పెట్టి వారి తీపిజ్ఞాపకాలను గుర్తుచేసుకుంటారు. కానీ ఆకస్మికంగా అదృశ్యమైపోతే, నెలలతరబడి ఆచూకీ తెలియకపోతే ఆ కుటుంబం అనుభవిస్తున్న నరకయాతనను మాటల్లో వర్ణించలేం. ఇక పిల్లలు అయితే ఆ తల్లిదండ్రుల గర్భశోకం తీర్చలేనిది, మాటలకు అందదు. చనిపోయారో, బతికి ఉన్నారో తెలియదు. బతికిఉంటే ఎలా ఉన్నారు? ఎలాంటి కష్టాలు అనుభవిస్తున్నారు? ఎప్పటికైనా తిరిగి వస్తారో, రారో తదితర ఆలోచనలతో కుటుంబం అనుభవించే మానసిక క్షోభ వర్ణనాతీతం. తెలుగురాష్ట్రాల్లో కూడా యేటా వేలాది మంది అదృశ్యమైపోతున్నారు. దశాబ్దాలు దాటిపోతున్నా ఆచూకీ దొరకకుండా పోతున్నది. కుటుంబ సభ్యులు గుళ్లు, గోపురాల చుట్టూ తిరుగుతున్నారు. కన్పించిన ప్రతిస్వామికి, బాబాలకు మొక్కుతున్నారు. అంజనం వేసి జాడచెప్పేవారి ఆచూకీ తెలుసుకొని ఆశ్రయిస్తున్నారు. ఆ బాబాలు చెప్పేదంతా అమలు చేస్తున్నారు. అందుకు ఎంతో డబ్బు ఖర్చు అవుతున్నది. గ్రామీణ ప్రాంతాల్లో అందులోనూ తీవ్రవాద ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో మారుమూల గ్రామాల్లో యువతీయువకుల అదృశ్యాల గురించి పోలీసులకు ఫిర్యాదు చేయడానికి వెనుకంజ వేస్తున్నారు. ఆ అదృశ్యం అటుంచి తీవ్రవాదులతో కలిసి ఉంటారనే అనుమానంతో మిగిలిన కుటుంబ సభ్యులను వేధింపులకు గురి చేస్తారనే భయంతో ఫిర్యాదులు కూడా చేయడం లేదు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. చట్టంలో అవసరం అనుకుంటే మార్పులు చేయాలి. పోలీసుశాఖలో దీనికో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలి. ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం చేసినా పోలీసు వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లే ప్రమాదం ఉంది.

తప్పనిసరి లేదా లాభదాయకమైతే తప్ప ప్రభుత్వాలు తమ వాగ్దానాలు నిలబెట్టుకోవు.



నెపోలియన్

ప్రజలు మంచి పనులు చేయడానికి సులభంగానూ, చెడు పనులు చేయడానికి క్లిష్టంగానూ ఉండేదే మంచి ప్రభుత్వం.



గ్లాడ్‌స్టన్

## ప్రజావాక్కు



### ట్రస్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చలేకపోయినందుకు, ప్రస్తుత పాలకులకు భిన్నంగా బ్రిటన్ ప్రధాని లిజ్‌ట్రస్ కేవలం నలభైఐదు రోజులకే పదవికి రాజీనామా చేయడం మానవతావాదులనుఆలోచింపచేసింది. ఎన్నికలముందు అలవికాని హామీలను అమలుచేయలేమని తెలిసినాఓటర్ల బలహీనతలను అడ్డుపెట్టుకొని అధికార పగ్గాలు చేపట్టాలని ఉవ్విళ్లూరే రాజకీయ నాయకులు 'ట్రస్'ను ఆదర్శంగా తీసుకోవలసిన అవశ్యకత ఎంతైనాఉంది. విదేశీబ్యాంకుల్లోఉన్న మననల్లధనం తీసుకువస్తాం, ఆదాయపు పన్ను పరిమితి ఐదు లక్షలకు పెంపు, ఏటా కోటి ఉద్యోగాలంటూ కేంద్రం, జాబ్ క్యాలెండర్ ద్వారా ఉద్యోగాల పూరింపు, మద్యపాన నిషేధం అమలు వంటి ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంప్రజలను మోసగించడం కేంద్ర, రాష్ట్రాలకు ఆనవాయితీగా మారింది. ఇటువంటి పరిస్థితుల్లో కేంద్రం, వివిధరాష్ట్రాలు ట్రస్‌నిఆదర్శంగా తీసుకోవాలి.

-యర్రమోతుధర్మరాజు, ధవళేశ్వరం

### దాడులను అరికట్టాలి

ప్రపంచంలో అత్యధిక సురక్షిత దేశాలలో ఒకటిగా పేరు పొందిన కెనడా దేశంలో ఇటీవల భారతీయులపై హిందువు ఆలయాలపై జరుగుతున్న వరుస దాడులు అక్కడి ప్రవాస భారతీయులను భయాందోళనలకు గురి చేస్తున్నాయి. ఇటీవల స్వామినారాయణ మందిరంపై జరిగిన దాడిలో 20మంది భారతీయులు గాయపడిన ఘటనతో ఈ దాడుల తీవ్రత తెలుస్తోంది. గత ఆరునెలల్లో జరిగినదాడులలో ఖలిస్థాన్ ఉగ్రవాదుల హస్తం ఉందని రుజువులు లభించినా అక్కడి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరం. ఈ నేపథ్యంలో అక్కడి భారతీయులు జాగ్రత్తగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం హెచ్చరించి ఊరుకుంటే సరిపోదు. తక్షణం అక్కడి ప్రభుత్వంతో సంప్రదించి భారతీయుల రక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకునేలా చేయాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఆలోచించుకోవాలి

ఈ మధ్యకాలంలో కొందరు ఒంటరిగా బస్టాప్‌లలో ఉన్న ఆడ వాళ్లతో అసభ్యంగా ప్రవర్తిస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారు. ఎవరైనావారిని వారించబోతే దాడులకు తెగబడుతున్నారు. ఇలా ఆడవాళ్లను వేధించేవాళ్లు ఇలాంటి పరిస్థితి తమ తోబుట్టువులు, కుటుంబ సభ్యులకు ఎదురైతే ఎలా ఉంటుందో వాళ్లుఎంత మానసిక క్షోభని అనుభవిస్తారో ఒక్కసారి ఆలోచిస్తే ఇటువంటి తప్పు చేయరు.

-నిమ్మగడ్డ కృష్ణా, హైదరాబాద్

### జనరిక్ మందులను వాడాలి

దైనందిన జీవితంలోమందుల వినియోగం నానాటికీ పెరిగిపోతోంది. రోజువారీమందులువాడే దీర్ఘకాలిక రోగాలు పెరుగుతున్నాయి. మందుల ధరాభారం రోగుల కుటుంబాల ఆర్థికస్థితిగతులను మార్చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో అతి తక్కువ ధరకు లభించే జనరిక్ మందులు సాధారణ మందులు లానే పనిచేస్తాయని చెప్పే వైద్యులు కరవయ్యారు. కంపెనీలు ఇచ్చే కమిషన్లకు కక్కుర్తిపడి బ్రాండెడ్ మందులు మాత్రమే వాడాల్సిందిగా రోగులను ప్రేరేపిస్తున్నారు. ఫలితంగా తప్పనిసరి పరిస్థితుల్లో అధిక ధరలకు బ్రాండెడ్ మందులు కొని జనాలు జేబులు గుల్లచేసుకుంటున్నారు. జన్ ఔషధ్ కేంద్రాల పనితీరు మెరుగుపరిచి ప్రతీ మండల కేంద్రంలో కనీసం ఒక జనరిక్ మందుల దుకాణం ఉండేలా చర్యలుతీసుకోవాలి. ప్రైవేట్ ఆస్పత్రికి అనుసంధానంగా ఏర్పాటు చేసుకుంటున్న ప్రతీ మందుల దుకాణంలో జనరిక్ మందులు అందుబాటులో ఉంచి ఇక్కడ జనరిక్ మందులు లభ్యమగును అని బోర్డు కూడా ఏర్పాటు చేస్తే మంచి ఫలితాలు వస్తాయి.

-సాలీనా రామారావు, శ్రీకాకుళంజిల్లా

### ఉద్యోగులకు న్యాయం జరిగేనా?

సిపిఎస్ విధానం అనేదిఉద్యోగుల జీవితంలో చాలా మెసపూరితమైంది. 2003 డిఎస్సీకి ఇది శాపంగా మారింది. ఆరోజు విడుదలైన నోటిఫికేషన్‌లో సిపిఎస్ విధానం గురించి అందులోలేదు. ఉపాధ్యాయుల స్వార్థాన్ని అడ్డంపెట్టుకొని రాజకీయ నాయకులు ఆడిన ఆటలో సమిధులయ్యారు 2003 డిఎస్సీ ఉద్యోగులు. ఏయే రాష్ట్రాలు 2004 కంటే ముందు ఉద్యోగాల నోటిఫికేషన్స్ ఇచ్చి,పరీక్షలు నిర్వహించినా ఫలితాలు ప్రకటించి రాజకీయ కారణాలచే ఆలస్యమై నియామకాలు జరగనప్పుడు వారందరికీ పాత పెన్షన్ వర్తింపచేయాలని మనదేశ అత్యున్నత న్యాయస్థానం రాష్ట్రాలను ఆదేశించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు దానికనుగుణంగా ఉద్యోగులసమాచారాన్ని సేకరించి నా నేటికీ ఇంకా రాష్ట్రప్రభుత్వాలు ఈవిషయాన్ని పట్టించుకోకుండా కాలయాపన చేస్తోంది.

-సి.శేఖర్, పాలమూరు

### సకాలంలో వేతనాలు ఇవ్వాలి

ప్రతినెల సకాలంలో జీతాలురాక ప్రభుత్వ ఉద్యోగులు అష్టకష్టాలు పడుతున్నారు. దాదాపుగా పదిహేను తారీఖు వరకు జీతాలు జమవుతున్నపరిస్థితి. రావలసిన బకాయిలు ఎప్పుడు వస్తాయోతెలియని అయోమయం. ప్రభుత్వం స్పందించి జీతాలు 1వతేదీన ఇచ్చేలా చర్యలు చేపట్టాలి.

-యాడవరం చంద్రకాంత్‌గౌడ్, సిద్ధిపేట

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రహసనంగా మారుతున్న ప్రజాస్వామ్యం!

**పోలీసులన్నా, చట్టాలన్నా ఏమాత్రం భయ భక్తులు లేకుండాపోయాయి. అందుకు చట్టాల్లోని లొసుగులు, కొందరు అవినీతి అధికారుల చేతివాటం, వీటన్నింటికంటే ప్రధానంగా కొందరు పోలీసు అధికారులతో సహా సీనియర్ అధికారులు మరికొందరు రాజకీయనేతలతో మమేకం కావడమే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఇప్పుడే కాదు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కోట్లాది రూపాయల నగదు పట్టుబడుతూనే ఉన్నది. కేసులు నమోదు అవుతూనే ఉన్నాయి. కానీ శిక్షలు వేయించడంలో దర్యాప్తు అధికారులు ఘోరంగా విఫలమవుతున్నారు.**

దామెర్ల సాయిబాబా

ధర్మాధర్మాలు తెలియవని కాదు. ఒకటి ఒంటబట్టడం లేదు. మరొకటి వదిలిపెట్టడం లేదన్నట్లుగా ఉంది రాజకీయ నాయకుల పరిస్థితి. ఎన్నికల్లో నిబంధనల పరిమితికి మించి ఖర్చుపెట్టరాదని, ప్రధానంగా డబ్బు,మద్యంతో ఓటర్లను ప్రలోభపెట్టరాదని స్పష్టంగా తెలుసు. కానీ అవి లేకుండా ఎన్నికల్లో విజయం సాధించలేమనే వాస్తవం కూడా వారికి తెలియకపోలేదు. రాజ్యం వీరభోజ్యం అన్న రాజుల కాలం నాటి క్షాత్రధర్మాన్ని మన నేతలు తు.చ తప్పకుండా అమలు చేస్తున్నారేమోననిపిస్తున్నది. ఎన్ని అక్రమాలకు పాల్పడినా, మరెన్ని అడ్డదారులు తొక్కైనా మద్యం పారించో, డబ్బులు వెదజల్లో, గజకర్ణ, గోకర్ణ, టక్కుటమార విద్యలన్ని ప్రదర్శించి విజయలక్ష్మిని దక్కించుకోవాలనే ఏకైక లక్ష్యంగా రాజకీయ నేతలు వ్యవహరిస్తుండడంతో రాజకీయాల్లో గందరగోళ పరిస్థితులేకాదు నైతిక విలువలు అడుగంటిపోతున్నాయి. ఇది ఇప్పటికిప్పుడు పుట్టిన సంప్రదాయం కాకపోయినా రానురాను శృతిమించి పరాకాష్టకు చేరుకోవడం ఆవేదనేకాదు ఆందోళన కలుగుతున్నది. తెలంగాణలో గురువారం జరగనున్న మునుగోడు ఉప ఎన్నిక ప్రచార సెగలు, పొగలు గ్రామాలను చుట్టుముట్టేశాయి. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు అన్ని మార్గాలను అవలంబిస్తున్నారు. ఆపద మొక్కులు మొక్కుతున్నారు. ఆ ఉప ఎన్నికలో పంపిణీ చేస్తున్న డబ్బు, ఏరులైపారుతున్న మద్యం, ముఖ్యంగా కొందరు అభ్యర్థులు పెడుతున్న వ్యయం ప్రజాస్వామ్యవాదులకే విస్మయం కలిగిస్తున్నది. అసలు ఇది ప్రజాస్వామ్యమా?పైసల స్వామ్యమా! అనే అనుమానం కలుగుతున్నది. కొందరు చోటామోటా నాయకులను వారివారి స్థాయిలను బట్టి ధర నిర్ణయించి కొనుగోలు చేసే కార్యక్రమం నిరాటంకంగా జరుగుతున్నట్లు వార్తలు అందుతున్నాయి. బుజ్జగింపుల పర్వంలోనే కోట్లాది రూపాయలు వెచ్చించినట్లు వార్తలు అందుతున్నాయి. దేశంలోనే అత్యంత ఖరీదైన ఎన్నికలుగా రికార్డు సృష్టించబోతున్నట్టు చెపుతున్నారు. ఇప్పటికే ఇరువైకోట్ల రూపాయల నగదుకు పైగా పట్టుబడింది. వెదజల్లుతున్న దాంట్లో ఇదిఅత్యంత స్వల్పంగా చెబుతున్నారు. మద్యం, మాంసం అమ్మకాలు మూడు నాలుగు రెట్లు పెరిగిపోయాయి. అక్కడ అయిదువందలు,రెండువేలనోట్లు తప్ప వంద,రెండువందల నోట్లు కన్పించడంలేదు. చిల్లరకు కొరత ఏర్పడింది. నోట్లకట్టలు విప్పినంత సేపు కూడా ఉండడం లేదని ఓ నాయకుడు వాపోతున్నాడు. ఎన్నికల ప్రక్రియపూర్తి అయ్యేసరికి దాదాపు అన్ని పార్టీలు కలిపి దాదాపు ఐదువందల కోట్ల రూపాయలు వెచ్చించవచ్చని అంచనా. ఎన్నికల సంఘం ఎన్ని హెచ్చరికలు చేసినా, మరొకపక్క ఆకస్మిక దాడులు నిర్వహించి పెద్ద ఎత్తున మద్యం, డబ్బు స్వాధీనం చేసుకొని కేసులు పెడుతున్నా ఇవేమీ ఆగడం లేదు. పోలీసులన్నా, చట్టాలన్నా ఏమాత్రం భయ భక్తులు లేకుండాపోయాయి. అందుకు చట్టాల్లోని లొసుగులు, కొందరు అవినీతి అధికారుల చేతివాటం, వీటన్నింటికంటే ప్రధానంగా కొందరు పోలీసు అధికారులతో సహా సీనియర్ అధికారులు మరికొందరు రాజకీయనేతలతో మమేకం కావడమే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఇప్పుడే కాదు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కోట్లాది రూపాయల నగదు పట్టుబడుతూనే ఉన్నది. కేసులు నమోదు అవుతూనేఉన్నాయి. కానీ శిక్షలు వేయించడంలో దర్యాప్తు అధికారులు ఘోరంగా విఫలమవుతున్నారు. 2014 సార్వత్రిక ఎన్నికల సందర్భంగాతెలంగాణ రాష్ట్రంలో మొత్తంపదహారువందల నలభై తొమ్మిది కేసులు నమోదుకాగా అందులో శిక్షపడింది ఇరవై శాతానికి మించి దాటలేదు. ప్రతి ఎన్నికల సందర్భాల్లో ఇదే పునరావృతం అవుతున్నది. చట్టాల్లో కొన్ని లోపాలు ఉన్నమాట వాస్తవమే కావచ్చు. మారిన కాలానుగుణంగా చట్టాలను కూడా మార్చాల్సిన అవసరం ఉంది. ఉన్న చట్టాలను ఏమాత్రం అమలు చేస్తున్నారు?సభలు నిర్వహించాలంటే ఇప్పుడు ఖర్చు కోట్లల్లోకి చేరింది. ఇప్పుడు తాజాగా తెలంగాణలో బుధవారం రాత్రి నలుగురు ఎమ్మెల్యేలను కొనేందుకు దాదాపు నాలుగు వందల కోట్ల రూపాయలు వెచ్చించేందుకు సిద్ధమైన బాగోతం ఒకటి వెలుగుచూసింది. అయితే ఇందులో నిజానిజాలు తేలాల్సి ఉంది. వీటన్నింటికంటే మించి లోపభూయిష్టంగా ఉన్న ఫిరాయింపుల చట్టాన్ని సమగ్రంగా మార్చాల్సిన అవసరం ఉంది. మూకుమ్మడిగా

ఒక్క మాట

కాని, ఒకరిద్దరుగా పార్టీమారినా అంతకు ముందున్న పార్టీ ద్వారా ఎన్నికైనా, లభించిన పదవులన్నింటికి రాజీనామా చేయాలి. అంతే కాదు ఐదేళ్ల కాలపరిమితికి ఎన్నికైన పదవికి మధ్యలో రాజీనామా చేస్తే ఆ నేతను ఐదేళ్లో, పదేళ్లో ఏపదవికి పోటీచేయడానికి వీల్లేకుండా అనర్హత వేసే విధంగా చట్టం రూపొందించాలి. ఆ ఉప ఎన్నిక నిర్వహణకు అయ్యే ఖర్చు ఆయన వద్ద నుండే వసూలు చేయాలి. అంతేకాదు పార్టీ ఫిరాయింపులలో స్పీకర్ నిర్ణయం కీలకంగా మారింది. అందులో కూడా మార్పులు తీసుకురావాలి. ఇలాంటి కఠినతరమైన చట్టాలు తేస్తే తప్ప ఈ కప్పదాట్లను నిరోధించలేం. ప్రస్తుతం వెలుగుచూసిన ఎమ్మెల్యేల కొనుగోళ్ల డ్రామా వ్యవహారం పరిశీలిస్తే రాజకీయాల్లో నైతిక విలువలు ఎంతటి పతనావస్థకు చేరుకున్నాయో అర్థంఅవుతాయి. అన్నింటి కంటే ముఖ్యంగా దర్యాప్తులో డొల్లతనం, పోలీసువ్యవస్థ సామర్థ్యం ప్రశ్నార్థకంగా మారుస్తున్నది. ఎందరో న్యాయనిపుణులున్నారు, సలహాదారులు న్నారు. నేరం రుజువు చేయలేకపోతే పోయారు. అందుకు ఎన్నో కారణాలుండవచ్చు. విచారణలో జాప్యం, సాక్ష్యాలు సహకరించకపోవడం, కొన్ని సందర్భాల్లో ఫిర్యాదుదారుడే నిందితులతో రాజీపడడం లాంటి కారణాలు ఎన్నో ఉండవచ్చు. రిమాండ్ రిపోర్టే చట్ట పరిధిలో లేకపోతే ఏమనుకోవాలి?ఎవరిని నిందించాలి.?లోపం ఎక్కడ ఉంది?ఎమ్మెల్యేల కొనుగోళ్ల ఆరోపణ కేసులో నిందితులను రిమాండ్‌కు పంపడానికి న్యాయమూర్తి నిరాకరించారంటే ఎంత అస్తవ్యస్తంగా రిమాండ్ రిపోర్టు తయారు చేశారో అర్థం అవుతుంది. ఇక ఆ విషయం అలా వదిలిపెడితే ఇంత బాహాటంగా ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేస్తూ అటు ఓటర్ల, ఇటు నాయకుల అమ్మకాలు, కొనుగోళ్లు జరుగుతుంటే ఎలక్షన్ కమిషన్ ఏంచేస్తుందనే ప్రశ్న ఉదయించక తప్పదు. ఒక్క మునుగోడేకాదు ఎక్కడ ఎన్నికలు జరిగినా అదేపరిస్థితి. ప్రజాస్వామ్య మనుగడకు ఎన్నికలుప్రాణం వంటివి. కానీ వాటిని రాను రాను ఇలా ఖరీదైన వ్యాపారంగా మార్చివేశారు. సంపన్నుల గుత్తసొత్తుగా రూపాంతరం చెందాయి. ఓట్లకు, నేతలకు వెలకట్టి ఇచ్చే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. ఈ ఎన్నికలకు ఎన్నికల కమిషనే ఊపిరి. అందుకే మన పెద్దలు భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా రాగద్వేషాలకు అతీతంగా స్వతంత్ర ప్రతిపత్తి హోదాతో దేశంలో చట్టసభలకు ఎన్నికలు నిర్వహించేందుకు రాజ్యాంగ నిర్మాతలు కేంద్ర ఎన్నికల కమిషన్‌ను ఏర్పాటు చేశారు. ఎన్నికల్లో ప్రచారం ఎలా చేయాలి? ఎంత ఖర్చుపెట్టాలి? ఎన్నివాహనాలు వాడాలి? సభలు, సమావేశాలు ఏ సమయం వరకు నిర్వహించుకోవచ్చు? తదితర విషయాలు స్పష్టమైన నిబంధనలతో ఎన్నికల నియమావళిని రూపొందించారు. ఇంత పకడ్బందీగా నియమావళి ఉందన్న విషయం చాలా కాలం వరకు దేశంలో అధికశాతం ప్రజలకు తెలియదు. కానీ చంద్రశేఖర్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఎన్నికల కమిషన్‌గా శేషన్ నియామకం జరిగిన తర్వాత కమిషన్‌కు ఎక్కడలేని గుర్తింపు ప్రాముఖ్యత వచ్చింది. రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా, నీతి నిజాయితీతో నిర్భయంగా వ్యవహరిస్తే ఉన్న చట్టాలతో ఎంత పకడ్బందీగా చేయవచ్చునో ఆయన మాటలతో కాకుండా చేతల్లో చూపించారు. కొమ్ములు తిరిగిన నాయకులకు చెమటలు పట్టించారు. కొందరి నాయకులకు అయితే పగటిపూటే కలలు తెప్పించారు. కరెంట్ స్తంభాలకు జెండాలు కట్టాలన్నా, గోడల మీద రాయాలన్నా వెనుకాముందు ఆలోచించాల్సిన పరిస్థితి. ఏతప్పు చేస్తే ఏమూల నుండి కనిపెట్టిచర్యలకు ఒడిగడతారో అనే భయం అభ్యర్థులతోపాటు వారిని బలపరుస్తున్న అనుచరుల్లో నెలకొనే పరిస్థితి తీసుకువచ్చారు. నిబంధనలను అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకోకపోతే తమ ఉద్యోగాలకే ముప్పు వస్తుందనే భయం అధికారులకు కూడా కల్పించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన రాజకీయ నేతలపై చర్యలు తీసుకోవడానికి ఇదే అధికారులు ఆనాడు వెనుకాడలేదు. అయితే శేషన్ తర్వాత అంత తీవ్రస్థాయిలో వ్యవహరించలేకపోయినా క్రమేపీ తగ్గుతూ పాత పరిస్థితిని తెచ్చిపెట్టారేమోననిపిస్తున్నది. పరిస్థితులు ఇలాగే కొనసాగితే రాజకీయ వ్యవస్థమీదనే విరక్తి కలుగుతుంది. పరిపాలనా వ్యవస్థపై అవిశ్వాసం పెరుగుతుంది. ఇది ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకరం. ●

# నిధులలేమితో కొట్టుమిట్టాడుతున్న పాఠశాలలు

కామిడి సతీష్‌రెడ్డి

రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని పాఠశాలల ఖాతాల్లో నిల్వ ఉన్న నిధులను విద్యాశాఖ వెనక్కి తీసుకోవడంతో ప్రధానోపాధ్యాయులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని సంవత్సరాలుగా పాఠశాలల ఖాతాల్లో ఉన్న నిధులను గత విద్యాసంవత్సరం మార్చి, ఏప్రిల్ చివరిలో విద్యాశాఖ వాపసు తీసుకుంది. వీటిని వినియోగించుకునే అవకాశం లేకపోవడంతో వెనక్కుపంపాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడంతో విద్యాశాఖ అధికారులు రూ.వందల కోట్ల నిధులు వాపసు చేశారు. అధిక ప్రభుత్వ పాఠశాలల్లో సంబంధిత నిధులు నిరుపయోగంగా ఉన్నట్లు గుర్తించిన ప్రభుత్వం ఈనిర్ణయం తీసుకుందని తెలుస్తోంది. పాఠశాలలు ప్రారంభమై సుమారు ఐదు నెలలు అవుతున్నా నిధుల కేటాయింపు విషయంపై స్పష్టత రాకపోవడంతో ప్రధానోపాధ్యాయులు బడి నిర్వహణపై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అన్ని జిల్లాల్లో వేలాది ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలలున్నాయి. ఇందులో ప్రాథమిక పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలలు, ఉన్నత పాఠశాలలున్నాయి. వీటిల్లో లక్షలాదిమంది విద్యార్థులు చదువుకుంటున్నారు. బడుల నిర్వహణకు ప్రతియేటా రెండు విడతల్లో ప్రభుత్వం గ్రాంటు మంజూరు చేస్తుంది. అన్నిజిల్లాలో రెండు సంవత్సరాలకు సంబంధించిన నిధులు వినియోగించని పాఠశాలలకు గ్రాంటు మొత్తాలు ఖాతాలో పడి ఉండడంతో ప్రభుత్వం ప్రత్యేక చర్యలుతీసుకుంది. బ్యాంకుల్లో నిల్వఉన్న నగదు మొత్తానికి వడ్డీకూడా జమచేస్తారు. ఈ లెక్కన అన్ని జిల్లాల్లోని అన్ని పాఠశాలలకు కలిపి రూ.వందల కోట్లు ఉన్నట్లు సమగ్రశిక్ష అధికారులు గుర్తించారు. ఏళ్లగా నిధులు ఉన్నా విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నా అధిక పాఠశాలలో వినియోగానికి నోచుకోలేదు. కొన్ని చోట్ల ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసి కమిటీచైర్మన్లు, సభ్యుల మధ్య సఖ్యత లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురయ్యాయనీ ఆరోపణలు వినవస్తున్నాయి. ప్రభుత్వం ప్రతి సంవత్సరం విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఒకటో తరగతి నుంచి పదో తరగతివరకు ఉన్న పాఠశాలలకు గ్రాంటువిడుదల చేస్తుంది. ఒకటి నుంచి 30లోపు విద్యార్థులున్న పాఠశాలలకు రూ. 12,500. 31 నుంచి 250 వరకు ఉన్న పాఠశాలలకు రూ. 25వేలు. 251 నుంచి 500 వరకు ఉన్న పాఠశాలలకు రూ. 50వేలు. 501 నుంచి 750 వరకు ఉన్న పాఠశాలలకు రూ. 75వేలు. 751కి పైబడి విద్యార్థులున్న పాఠశాలలకు రూ.లక్ష చొప్పున ప్రభుత్వం గ్రాంటు విడుదల చేస్తుంది. ప్రతి విద్యాసంవత్సరం నవంబరు మాసంలో మొదటి విడత, మార్చి మాసంతో రెండవ విడత గ్రాంటు మంజూరు అవుతుంది. ప్రభుత్వం ప్రతియేడాది విడుదల చేసినగ్రాంటును వినియోగించుకోవడానికి అవసరమైన మార్గదర్శకాలను సూచించింది. ప్రధానోపాధ్యాయులు పాఠశాలకు అవసరమైన చాక్‌పీసులు, డస్టర్లు, రిజిస్టర్లు, పుస్తకాలు, మధ్యాహ్న భోజనం లెక్కల జిరాక్సులు, రిపబ్లిక్ డే, స్వాతంత్ర్య దినోత్సవం, ఇతర జాతీయ దినోత్సవాల సందర్భంగా ఉత్సవాలు నిర్వహణకు, పాఠశాలకు అవసరమైన సందర్భాల్లో సున్నాలు వేయడం, చిన్న చిన్న మరమ్మతులకు సంబంధిత గ్రాంటునుంచి నిధులు వినియోగించుకునే అవకాశాలున్నాయి. విద్యాసంవత్సరం చివర్లో నిధులు విడుదల చేయడంతో కొన్ని పాఠశాలల్లో ఖర్చు చేయలేకపోతున్నారు. నిధులు వచ్చిన తర్వాత తీసుకోవచ్చులే అని ముందుగా ప్రధానోపాధ్యాయులు సొంత డబ్బులు వెచ్చిస్తున్నారు. నిధులువచ్చిన తర్వాతవాటిని తీసుకోవాలని అనుకుంటే కొందరు ఎస్ఎంసి సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. దీంతో పాఠశాల నిర్వహణకు అవసరమైన నిధులవ్యయం ప్రధానోపాధ్యాయులకు కష్టతరంగా మారుతోంది. దీనికితోడు ప్రభుత్వ ఆదేశాల మేరకు గతంలో గల పాఠశాలగ్రాంటు నిర్వహణ బ్యాంకు ఖాతాలకు ప్రధానోపాధ్యాయుల, ఎస్ఎంసి చైర్మన్లు రద్దు చేసుకున్నారు. కొత్త ఖాతాలను తెరవడానికి ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావడంతో ఎక్కువగా కెనరా బ్యాంకులో ఈసారి ఖాతాలు తెరిచారు. ప్రభుత్వపాఠశాలల నిర్వహణకు అవసరమైన గ్రాంటు సమస్యను ప్రభుత్వం పరిష్కరించాలి. గ్రాంటు లేకపోవడం వల్ల ప్రధానోపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాల నిర్వహణ కష్టతరంగామారుతోంది. చిన్న చిన్న సమస్యలకు నిధులవ్యయం తలనొప్పిగా తయారైంది. ప్రస్తుత విద్యాసంవత్సరానికి విద్యార్థుల సంఖ్య ఆధారంగా ప్రభుత్వం గ్రాంటుమంజూరు చేయలేదు. అనేక జిల్లాల్లోని పాఠశాలల్లో గత యేడాది కెనరా బ్యాంకులో ప్రధానోపాధ్యాయులు, యస్ఎంసి చైర్మన్‌తో సంయుక్తంగా ఖాతా తెరవడానికి ఫొటోస్, అప్లికేషన్స్ సమర్పించారు. డబ్బులు మాత్రం జమకాలేదు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జేబులనుండి సొంత డబ్బులుఖర్చుపెడుతూ ఉన్నారు. ప్రభుత్వం అన్ని పాఠశాలల్లో బ్యాంక్ అకౌంట్ తెరచిన వారి అకౌంట్‌లో డబ్బులు జమచేయాలి. ●

# గవర్నర్ వ్యవస్థ కేంద్రం చేతిలో కీలుబొమ్మ?

డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్

భారత రాజ్యాంగం ప్రకారం గవర్నర్ వ్యవస్థ కేవలం నామమాత్రపు అధికారాలు గల అలంకార ప్రాయమైన పదవి మాత్రమే. ముఖ్యమంత్రి అధ్యక్షతనగల మంత్రి మండలి సలహాల ప్రకారమే గవర్నర్ నడుచుకోవాలి. రాష్ట్రంలో ముఖ్యమంత్రి, ఇతర శాసనసభ సభ్యులు ప్రజల ద్వారా ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నిక కాబడిన ప్రజాప్రతినిధులు. వారు ఉభయ సభల్లో ప్రజల సంక్షేమానికి ఉద్దేశించి బిల్లులను ప్రవేశపెట్టి, చర్చలుజరిపి మెజారిటీ సభ్యుల ఆమోదంతో పాస్ చేసిన వాటిని గవర్నర్ సంతకం కోసం పంపినప్పుడు, వాటిని గవర్నర్ తప్పనిసరిగా ఆమోదించవలసిందే. ఏమైనా సందేహాలు వుంటే గవర్నర్ వాటిని నివృత్తి చేసుకోవచ్చు. లేదా తగిన సూచనలతో తిరిగి పునర్ విచారణ జరపమని శాసనసభకు తిప్పి పంపవచ్చు. సవరణలతో గానీ లేదా యధాతథంగా గానీ తిరిగి బిల్లును శాసనసభ ఆమోదిస్తే విధిగా గవర్నర్ ఆమోదం తెలపవలసిందే. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వారధిగా ఉండవలసిన ఉన్నత రాజ్యాంగపదవి తరచుగా ఇలా వివాదాస్పదం కావడం శోచనీయం. రాష్ట్రప్రభుత్వం రూపొందించిన చట్టం రాజ్యాంగ బద్ధంగా లేకపోతే కోర్టులు అవి చెల్లవని తీర్పులు ఇస్తాయి. అంతేగానీ గవర్నరు రాష్ట్ర ప్రభుత్వ బిల్లులపై తీర్పులు చెప్పడం తన విధికాదు. గవర్నర్ నేరుగా రాష్ట్రపతికి బాధ్యత వహిస్తాడు. అంతేకానీ కేంద్ర హోంమంత్రికో, ప్రధాన మంత్రికో బాధ్యత వహించడు. కానీ ప్రస్తుత గవర్నర్లు పూర్వాశ్రమంలో తమ రాజకీయ పార్టీకి చెందిన వారే కావడంతో వారు స్వతంత్రంగా, స్వేచ్ఛగా పార్టీ విధేయతతో సంబంధం లేకుండా వ్యవహరించలేకపోతున్నారు. అందుకే గవర్నర్లు కేంద్ర హోం మంత్రిని, ప్రధానమంత్రిని కలిసి తగిన సూచనలతో, సలహాలతో నడుచుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం తమ రాజకీయ పార్టీ ప్రయోజనాల కోసం గవర్నరు వ్యవస్థను ప్రభుత్వ ఏజెంట్లుగా వాడుకుంటుంది. గవర్నర్ల నియామకం రాజకీయ పార్టీలకు అతీతంగా జరగాలి. ఆయా రంగాలలో సమాజ సేవకులను, మేధావులను, శాస్త్రవేత్తలను నియమించాలి. వారు నిష్పాక్షికంగా, రాజ్యాంగ బద్ధంగా నడుచుకోవాలి. ఉన్నత వ్యక్తిత్వంతో రాష్ట్ర ప్రథమ పౌరుడిగా నడుచుకోవాలని భారత సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు గతంలోనే సూచనలు చేసింది. గవర్నర్లు రాజకీయ పునరావాసం కోసం, వృద్ధనాయకులను తమ ఏజెంట్లుగా కేంద్రం నియమిస్తుంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పెద్దనోరుతో పెడబొబ్బలు పెడుతూ గవర్నరు ఏకపక్ష నిర్ణయాలను విమర్శించిన వారే తాము కేంద్రంలో అధికారంలోకి రాగానే గవర్నరు వ్యవస్థను తమకు అనుకూలంగా మలుచుకుంటున్నారు. ప్రతిపక్ష పార్టీలు అధికారంలో గల రాష్ట్రాలను ఇబ్బందులు పెడుతున్నారు. తాజాగా కేరళలో ఎల్.డి.యఫ్.ప్రభుత్వం రూపొందించిన శాసన సభ ఆమోదించిన 'విశ్వవిద్యాలయ చట్ట సవరణ బిల్లు'పైసంతకం చేయకుండా, పునర్ సమీక్ష కోసం సభకు తిరిగి పంపకుండా తీవ్ర జాప్యం చేయడం, పైగా తన చర్యను ప్రశ్నిస్తే గవర్నర్ ఆరీఫ్ మహ్మద్‌ఖాన్ మంత్రులపై చర్య తీసుకుంటానని బెదిరిస్తున్నారు. నిజానికి రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఆయనకు అలాంటి అధికారం లేదు. గతంలో కేంద్ర మంత్రిగా పనిచేసిన వ్యక్తికి ఈ విషయం తెలియదా? తెలంగాణలో గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ శాసనసభ ఆమోదించిన 8 బిల్లులు సంతకం పెట్టకుండా గత ఆరువారాలుగా పెండింగ్‌లో పెట్టడం ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. గతంలో కూడా తాను తలచుకుంటే రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టగలనని, తనకు విస్తృత అధికారాలు ఉన్నాయని వ్యాఖ్యానించడం 'ఇగో'ల సమస్యగా కనపడుతుంది. 1983లో ఆనాడు ఎన్టీరామారావును పదవి నుండి తొలగించి గవర్నర్ రామ్‌లాల్ అబాసుపాలు అయ్యాడు. అలాగే 2005లో బీహార్‌లో 'బూటాసింగ్' జార్ఖండ్‌లో 'సిబ్తెరజీ' తమకు లేని అధికారాలను ఊహించుకొని గవర్నర్ వ్యవస్థకు చెడ్డపేరు తెచ్చారు. అలాగే గత కొంతకాలంగా గోవా, అరుణాచల్‌ప్రదేశ్, మణిపూర్, ఉత్తరాఖండ్, కర్ణాటక, మేఘాలయ, బీహార్ గవర్నర్లు తీసుకున్న నిర్ణయాల పట్ల అనేక విమర్శలు వచ్చాయి. పశ్చిమబెంగాల్‌లో మమతాబెనర్జీకి ఆనాటి గవర్నర్ 'జగదీప్ ధన్ ఖడ్' వివాదాలు అందరికీ తెలిసిందే. నాడు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రేకు గవర్నర్ 'భగత్‌సింగ్ కోశ్యారీ' మధ్య తలెత్తిన వివాదం గవర్నరు పనితీరుపై విమర్శలువచ్చాయి. ఇప్పుడు తమిళనాడు, పంజాబ్ ముఖ్యమంత్రులు కూడా ఆయా రాష్ట్రాల గవర్నర్లతో నిత్య వివాదాలతో మునిగితేలుతున్నారు. కేంద్ర,రాష్ట్ర సంబంధాలలో కీలక పాత్ర వహించి రాష్ట్ర ముఖ్యమంత్రి, గవర్నరు రాజ్యాంగబద్ధంగా నడుచుకొంటేనే ప్రజాస్వామ్యం గౌరవంగా మనగలుగుతుంది. గతంలో గవర్నర్ వ్యవస్థ పనితీరుపై అనేక సంస్థలు అనేక విలువైన సూచనలను చేశాయి. వాటిని ఆచరణలో పెట్టడంమంచిది. ముఖ్యమంత్రులు, రాష్ట్ర మంత్రులు, ఉన్నత అధికారులు విధిగా ప్రొటోకాల్ పాటించాలి. గవర్నరుకు ఇవ్వవలసిన గౌరవాన్నిచ్చితీరాలి. రాజ్యాంగపరమైన మర్యాదను, విధి, విధానాలను పాటించాలి. ముఖ్యమంత్రి రాష్ట్రపాలనకు సంబంధించిన రిపోర్టులను తప్పక గడువులోగా సమర్పించాలి. పదవులు, హోదాలు శాశ్వతం కాదు. పరస్పర గౌరవం, మానవతాసంబంధాలు ఎవరైనా పాటించాల్సిందే. ●



05ATP27_05ATP27.qxd 28-10-2022 PM 10:46 Page 1



# ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల ఫిట్ ఇండియా 3.0 రన్

-ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా నిర్వహణ



ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల ఫిట్ ఇండియా 3.0 రన్

ఉరవకొండ, అక్టోబర్ 28 ప్రభాతవార్త : మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలోగల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు శుక్రవారం 3.0 రన్ నిర్వహించారు. ఆజాదీకా అమృత్ మహోత్సవ్ లో భాగంగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కొనసాగిన రన్‌లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. కళాశాల నుండి చిన్నముష్టూరు గ్రామం బస్టాప్ అక్కడి నుండి తిరిగి కళాశాల వరకు 3 కిలోమీటర్లపాటు పరుగు కొనసాగించారు. దేహధారుద్యానికి, ఆరోగ్యవంతమైన జీవనానికి వ్యాయామం, పరుగు ఎంతో దోహదపడుతుందని అందరికీ చాటిచెప్పడానికి ఈ కార్యక్రమం చేపట్టినట్లు కళాశాల వర్గాలు తెలిపాయి. పరుగువల్ల ఊబకాయం రక్తపోటు, గుండె, ఊపిరితిత్తులకు సంబంధించిన వాధ్యులు దరిచేకుండా చూసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అష్రఫ్ అలీ, ట్రిపుల్ ఇఇ ఇంచార్జ్ వై.సురేష్‌బాబు, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ కె.వెంకటేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపారం చేసుకొని చెత్తాచెదారాన్ని పడేసి వెళ్లారు..!

-ఇబ్బందులు పడుతున్న ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు

-వ్యాపారులపై చర్యలు తీసుకోవాలంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు



చెత్తాచెదారాన్ని చూపుతున్న పాఠశాల విద్యార్థులు

ఉరవకొండ, అక్టోబర్ 28 ప్రభాతవార్త : నాలుగైదు రోజుల పాటు బాణాసంచా వ్యాపారం చేసుకొని లక్షలాది రూపాయలు సంపాధించుకున్న వ్యాపారులు పట్టణంలోని స్థానిక ఎస్.కె. ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానం మొత్తం చెత్తాచెదారాన్ని పడేసి వెళ్ళడంతో విద్యార్థులు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. దీపావళి పర్వదినం ముందురోజు నుండి గురువారం వరకు 10 స్టాళ్ల ఏర్పాటు చేసుకొని లైసెన్సు పొందిన వ్యాపారులు బాణాసంచా విక్రయించుకున్నారు. అంతవరకు బాగానే ఉండగా శుక్రవారం తెల్లవారుజామున దుకాణాలన్నింటినీ తొలగించుకున్నారు. అయితే ఈక్రమంలో బాణాసంచా వ్యర్థాలు, బ్యానర్లు తదితరాలను ఎక్కడికక్కడ పడేసి వెళ్లిపోయారు. నియోజకవర్గ స్థాయిలో 3 రోజులపాటు కొనసాగే క్రీడాపోటీలు శుక్రవారం నుండి పాఠశాల క్రీడామైదానంలో ప్రారంభం కావడంతో విద్యార్థులే క్రీడామైదానంలోని బాణాసంచా వ్యాపారులు వదిలివెళ్లిన చెత్తా చెదారాన్ని కొంతవరకు తొలగించుకోవాల్సి వచ్చింది. సంబంధితశాఖ అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన బాణాసంచా వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

# చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే బంగారు భవిశత్తు..!

-నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీల ప్రారంభోత్సవంలో ఎంఈఓ

-ఐదు మండలాల నుండి పోటీలకు హాజరైన 450 మంది విద్యార్థులు



మాట్లాడుతున్న మండల విద్యాధికారి హెచ్.ఈశ్వరప్ప





కబడ్డీ, వాలీబాల్ పోటీలు జరుగుతున్న దృశ్యాలు

ఉరవకొండ, అక్టోబర్ 28 ప్రభాతవార్త : చదువుతోపాటు క్రీడల్లోనూ రాణిస్తే బంగారు భవిశత్తు మీ సొంతమవుతుందని మండల విద్యాధికారి హెచ్.ఈశ్వరప్ప పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో 3 రోజులపాటు జరిగే నియోజకవర్గస్థాయి క్రీడా పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రీడాకారులనుద్దేశించి ఎంఈఓ మాట్లాడుతూ గెలుపోటములను సమానంగా తీసుకొని గెలుపునకు పొంగిపోకుండా ఓటమికి లొంగిపోకుండా ముందుకు సాగాలన్నారు. అప్పుడే జీవితంలో ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా వాటినని ్నంటినీ అధికమించగలుగుతారన్నారు. నియోజకవర్గంలోని ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు, బెలుగుప్ప, కూడేరు మండలాల్లోని వివిధ పాఠశాలలకు చెందిన దాదాపు 450 మంది క్రీడాకారులు పాల్గొనగా వారికి ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, త్రోబాల్, టెన్నికాయిట్, బాల్ బాడ్మింటన్, యోగ, అథ్లెటిక్స్ లో పోటీలు నిర్వహిస్తున్నారు. తొలిరోజు అండర్ 14, 17 విభాగాల్లో బాలురుకు పోటీలు జరిగాయి. నియోజకవర్గస్థాయి పోటీల్లో రాణించిన విద్యార్థులను ఎంపికచేసి జిల్లాస్థాయి పోటీలకు పంపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ నియోజకవర్గ ఇంచార్జ్ వై.క్రిష్ణారెడ్డి, మండల కో ఆర్డినేటర్ సి.మారుతీప్రసాద్ వివిధ పాఠశాలల పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.

# శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి



వక్తలు మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి, అక్టోబర్ 28 ప్రభాతవార్త '

మారుతున్న ఆధునిక పరిజ్ఞానం దృష్ట్యా నేటి సమాజంలో విద్యార్థి స్థాయి నుండే శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుందని వక్తలు సూచించారు. స్థానిక బాలికల గురుకుల విద్యాలయంలో శుక్రవారం పాఠశాల స్థాయి చెకుముకి టాలెంట్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా 23 పాఠశాలల నుండి విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో ప్రతిభ చూపిన వారిని మండల, జిల్లా, రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కా ర్యక్రమంలో జెవివి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రంగన్న, అధ్యక్ష, కార్యదర్శులు రామాంజినేయులు, వెంకటరామిరెడ్డి, ప్రిన్సిపాల్ ప్రభాకర్, మల్లికార్జున, గురుశంకర్, బాబు, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ స్థాయి స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జిఎఫ్) నిర్వహణ



జావలిన్ త్రో నిర్వహిస్తున్న దృశ్యం

**కొత్తచెరువు, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** ప్రభుత్వం రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం క్యాలెండర్ ఇయర్ ప్రకారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించడం జరుగుతుందని వ్యాయామ ఉపాధ్యాయులు తెలియజేశారు. వాటిలో భాగంగా కొత్తచెరువు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో శుక్రవారం పుట్టపర్తి నియోజకవర్గ స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించామన్నారు. ఎస్‌జిఎఫ్‌లో ప్రధానంగా కోకో, వాలీబాల్, త్రోబాల్, టెన్నికాయిట్, బాల్‌బ్యాడ్మింటన్, యోగ గేమ్స్, 100 మీటర్ల షాట్‌ఫుట్ ఆటలను నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన దాదాపు 500 మంది విద్యార్థినీ విద్యార్థులు పోటీపడగా వారిలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేయడం జరిగిందన్నారు. ఈ గేమ్స్ వ్యాయామ ఉపాధ్యాయులు ప్రభాకర్, వెంకటేష్, రామకృష్ణ, ఓబులేసు, రమేష్‌ల ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ఇన్‌చార్జ్ ఎంఇఓ వెంకటరమణ నాయక్, ఎంపిపి గాయత్రి, రెడ్డప్పరెడ్డి, కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు చెన్నకేశవరెడ్డి, స్కూల్ కమిటీ ఛైర్మన్ గిరి, వైస్ ఎంపిపి సరళ తదితరులు పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

# తన అనుచర వర్గంపై ఎమ్మెల్యే కక్షసాదింపు

-వచ్చే ఎన్నికల్లో బరిలో ఉంటా-పాముదుర్తి ఇంద్రిజిత్ రెడ్డి

బుక్కపట్నం రూరల్, అక్టోబర్ 28, ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న పాముదుర్తి ఇంద్రజిత్ రెడ్డి



సమావేశానికి పెద్ద ఎత్తున హాజరైన నాయకులు, కార్యకర్తలు

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న తనపై, తన అనుచర వర్గంపై పుట్టపర్తి శాసన సభ్యుడు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని దీనిని తాను తీవ్రంగా ఖండిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే పాముదుర్తి రవీంద్రారెడ్డి తనయుడు, వైకాపా నాయకుడు పాముదుర్తి ఇంద్రిజిత్ రెడ్డి తెలియజేశారు. శుక్రవారం మండల పరిధిలోని పాముదుర్తి గ్రామంలో తన స్వగృహం నందు వైకాపా అసమ్మతి నాయకులు, కార్యకర్తలతో ఆయన పెద్ద ఎత్తున ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంద్రజిత్ రెడ్డి మాట్లాడుతూ, తన అనుచరులు, పాముదుర్తి అభిమానులనే లక్ష్యంగా చేసుకొని పోలీసులను ఉపయోగించి ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు వాపోయారు. ముఖ్యంగా చేసిన పనులకు బిల్లులు చెల్లించకుండా ముప్పతిప్పలు పెడుతున్నారని, ఇంతకాలం అన్ని భరిస్తూ వచ్చామని, ఇక సహించేదిలేదన్నారు. ఎట్టిపరిస్థితుల్లోఏను వచ్చే ఎన్నికల్లోతో పుట్టపర్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా తానే బరిలో ఉంటానన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చినప్పటి నుండి పుట్టపర్తిలో నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలపై ఇప్పటికే వైకాపా సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందని, రానున్న రోజుల్లో నియోజకవర్గం వ్యాప్తంగా ఆరు మండలాల్లో భారీ ఎత్తున నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించి అధినేత దృష్టికి తీసుకెళతానన్నారు. రాబోవు ఎన్నికల్లో అధిష్టానం తనకే టికెట్ కేటాయిస్తుందన్న ప్రగాఢ విశ్వాసం తనకు ఉందన్నారు. తాను నిర్వహిస్తున్న ఆత్మీయ సమావేశాలకు తరలివస్తున్న నాయకులు, కార్యకర్తలకు ప్రతి ఒక్కరికీ పేరుపేరున ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా అండగా నిలబడతానని స్పష్టం చేశారు. కాగా, పాముదుర్తిలో ఇంద్రజిత్ రెడ్డి నిర్వహించిన ఆత్మీయ సమావేశంకు భారీఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలిరావడం ప్రస్తుతం మండలంలో హాట్‌టాపిక్‌గా మారింది.

# ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన వాల్మీకులు



ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేస్తున్న వాల్మీకులు దృశ్యం

బుక్కపట్నం రూరల్, అక్టోబర్ 28, ప్రభాతవార్త

మండల కేంద్రమైన బుక్కపట్నంలోని వైఎస్ఆర్ కూడలి వద్ద ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం వాల్మీకి కులస్తులు పాలాభిషేకం నిర్వహించారు. వాల్మీకులకు ఎస్‌టి జాబితాలోకి చేర్చేందుకు శ్యామ్యుల్ ఆనంద్‌కుమార్ ఏకసభ్య కమిటీని నియమించిన నేపథ్యంలో వాల్మీకులు హర్షం వ్యక్తం చేస్తూ ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలియజేశారు. శుక్రవారం తేరుకూడలిలోని వైఎస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద ముఖ్యమంత్రి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పాలాభిషేకం నిర్వహించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం ప్రధాన కార్యదర్శి పాదయాత్ర శంకర్, వైకాపారాష్ట్ర బిసి సెల్ సంయుక్త కార్యదర్శి కృష్ణయ్య, అగ్రహారం సర్పంచ్ నాగమణి, బుక్కపట్నం గ్రామానికి చెందని పూలకుంట్ల నాగభూషణ, రామకృష్ణ, సిద్ధరాంపురం కేశప్ప, ఈశ్వరయ్య, నేలకోటప్ప తదితరులు భారీ సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తాగునీటి పైపులైన్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి

**బళ్లారి, అక్టోబర్28, ప్రభాతవార్త ;** నగరంలోని 21వ వార్డు పరిధిలో శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానం నుంచి వాటర్ బూస్టర్ వరకు తాగునీటి పైపులైన్లను అమర్చే పనులను స్థానిక ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి పరిశీలన జరిపారు. పైపులైన్ పనుల కారణంగా గాంధీనగర్ మెయిన్ రోడ్డులో వాహనాల సంచారానికి ఇబ్బంది కలుగుతున్న దృష్ట్యా సదరు పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాల్సిందిగా ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. కార్పొరేటర్ శ్రీనివాస్‌మోత్కర్, కేఎంఎఫ్ డైరెక్టర్ వీరశేఖర్‌రెడ్డి, మల్లన్నగౌడ తదితరులు పాల్గొన్నారు.



తాగునీటి పైపులైన్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి

# ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా వై.ఎస్.జగన్ పాలన..!

-ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

-ఎన్ఎన్‌పీ తండాలో గడప గడపకు మన ప్రభుత్వం



ఎన్‌పీపీ తండాకు చెందిన స్వాగతం పలుకుతున్న మహిళలకు అభివాదం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, అక్టోబర్ 28 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి పాలన ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం ఎన్ఎన్‌పీ తండా గ్రామంలో శుక్రవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే గ్రామానికి చేరుకోగానే స్థానిక వైసీపీ శ్రేణులు, తండా వాసులు పూలజల్లు కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. ఆయన స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఇంటింటికీ వెళ్లి గడిచిన మూడేళ్లలో వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ వ్యక్తిగత లబ్దిని వివరించే బ్రోచర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా తీసుకొచ్చిన సచివాలయ, వాలంటీర్ వ్యవస్థలు, రైతు భరోసా కేంద్రాలపై ఇతర రాష్ట్రాలతోపాటు కొన్ని దేశాలు కూడా అధ్యయనం చేస్తున్నాయని వివరించారు. జగన్‌ను ఇలాగే ఆదరిస్తే ఇంటికి పెద్దకొడుకులా ఉంటూ పేదల జీవితాల్లో వెలుగులు నింపుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రమావత్ దేవీబాయి, పార్టీ మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, నాయకులు ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం



జెఇతో మాట్లాడుతున్న కోట్ల సుజాతమ్మ

గుంతకల్లు టౌన్, అక్టోబర్ 28 ప్రభాతవార్త : రైతులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ కోట్ల సుజాతమ్మ అన్నారు. ఆలూరు బ్రాంచ్ కెనాల్‌కు నీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఆమె స్థానిక తుంగభద్ర దిగువ కాలువ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం 2400 కోట్ల విద్యుత్ బకాయిలు చెల్లించని మూలంగానే హంద్రీనీవా కాలువకు నీరు రావడంలేదన్నారు. ఇసుక, లిక్కర్, తదితర వాటి మీద వున్న ప్రేమ రైతులపై లేదన్నారు. రైతుల కంట కన్నీరు తెప్పించిన ఏ ప్రభుత్వం కూడా నిలబడలేదని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ఆలూరు బ్రాంచ్ కెనాల్ కింద 14500 ఎకరాలు రైతులు సాగుచేసుకుంటున్నారన్నారు. పంట అదునుకు వచ్చిన సమయంలో నీరు బంద్ చేయడంతో రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం వుందని ఆమె పేర్కొన్నారు. హెచ్‌ఎల్‌సి కాలువకు నాలుగు రోజుల్లో నీరు విడుదల చేయకపోతే రైతులతో కలిసి పెద్దఎత్తున ఉద్యమాన్ని చేపడతామని ఆమె హెచ్చరించారు. అనంతరం అక్కడికి వచ్చిన జెఇ మంజునాథ్‌కు ఆమె చర్చలు జరిపారు. నాలుగు రోజుల్లో నీరు విడుదల చేస్తామని జెఇ హామి ఇచ్చారు.

# అబ్బో చలికాలం మొదలైంది..!

-వారం రోజులుగా పెరుగుతున్న చలి తీవ్రత

-ఉదయం సమయాల్లో కమ్ముకొంటున్న పొగమంచు

-కనువిందు చేస్తున్న తెల్లవారుజాము ప్రకృతి అందాలు



ప్యాపిలివద్ద పంటపొలంలో జింకల సంచారం దృశ్యం

**ఉరవకొండ, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** చలి కాలం మొదలవ్వగా పొగమంచు నడుమ ప్రకృతి అందాలు కనువిందు చేస్తున్నాయి. దాదాపు వారం రోజులుగా వాతావరణంలో పెనుమార్పులు చోటుచేసుకొంటున్నాయి. పగటి ఉష్ణోగ్రతల్లో పెద్దగా మార్పులేకపోయినప్పటికీ సాయంత్రం 6 గంటలు మొదలవుతున్న చలి తెల్లవారుజాము సమయంలో వణుకు పుట్టిస్తుండగా ఒక్కోరోజు పొగమంచు కమ్ముకోవడం ప్రారంభమైంది. ముఖ్యంగా రబీ పంటకాలం కావడంతో రైతులు, రైతు కూలీలు వణికించే చలిలోనే ఎండ్లబండ్లు, ట్రాక్టర్లలో పొలం పనులకు వెళ్లడం కనిపిస్తోంది. తెల్లవారుజాము సమయాల్లో పంటపొలాల్లో ఆహార కోసం బయటికివచ్చే జింకల మందలతో ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు మండలాల్లోని పొలాలు కనువిందు చేస్తున్నాయి. తెల్లవారుజాము మొదలు, సూర్యోదయం వరకు ఆకాశంలో ఏర్పడే రంగులు, అద్భుతమైన వాతావరణం ప్రకృతి ప్రేమికులను ఎంతగానో కనువిందు చేస్తున్నాయి. అందరికంటే ముందు విధుల్లోకి వచ్చే పేపర్ బాయ్స్ చలికి వణుకుతూనే పాఠకులకు దినపత్రికలను చేరవేస్తున్నారు. తెల్లవారుజాము సమయంలో ఏ టీకొట్టు చూసినా ప్రజలతో కిటకిటలాడుతూ కనిపిస్తోంది. మరో వారం పది రోజుల్లో చలి తీవ్రత మరింత పెరుగుతుందని తెలుస్తోంది. ఇదిలావుండగా వాయుగుండం ప్రభావంతో మరో 3 రోజులపాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ విభాగం హెచ్చరికలు జారీ చేస్తుండటంతో చలి తీవ్రత కూడా పెరిగే అవకాశం కనిపిస్తోంది. శుక్రవారం ఉదయం మొదలు రాత్రి వరకు ఆకాశం మేఘావృతంగానే ఉండగా పగటి ఉష్ణోగ్రత భారీ తగ్గి చలి వేయడం విశేషం.

# పెన్షన్ యోజనకు డిమాండ్ చేస్తూ 30న సంకల్పయాత్ర



పత్రికాగోష్టిలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రభుత్వ ఎన్‌పిఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు తిప్పారెడ్డి

బళ్లారి, అక్టోబర్28, ప్రభాతవార్త ;

రాష్ట్ర ప్రభుత్వపు ఎన్‌పిఎస్ ఉద్యోగుల సంఘం డిశంబర్ 19 నుంచి నిరవధిక సమ్మెలో భాగంగా ఈనెల 30న బళ్లారిలో సంకల్ప యాత్ర చేపట్టనున్నట్లు కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ ఎన్‌పిఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు తిప్పారెడ్డి తెలిపారు. శుక్రవారంనాడు పత్రికాగోష్టిలో మాట్లాడిన ఆయన 2006లో జారీలోకి వచ్చిన ఎన్‌పిఎస్ యోజన కారణంగా ప్రభుత్వ ఉద్యోగులు తమ భవిష్యత్‌పై నమ్మకం కోల్పోయినట్లయ్యిందని, ఉద్యోగులకు పదవీ విరమణ తర్వాత తగు భద్రత కల్పించే ఆవశ్యకత ఎంతగానో ఉన్నదన్నారు. 30న ఉదయం 11 గంటలకు నగరంలోని ఫైర్ స్టేషన్ సర్కిల్ నుంచి సుమారు 3 వేల బైకులతో ర్యాలీ జరుపుతున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే దేశంలోని ఐదు రాష్ట్రాల్లో ఎన్‌పిఎస్ రద్దు అయ్యింది. 6వ రాష్ట్రంగా కర్ణాటక కావాలన్నదే తమ పోరాటం లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. సంఘం ప్రధాన కార్యదర్శి బి.సిద్ధప్ప, డాక్టర్ రాజశేఖర్, ఎస్.గాణిగేర, సునీల్‌కుమార్, ఎన్.రమేష్, డా.శివుఅరికేరి పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కమీషనర్‌కు వినతి



కమీషనర్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

గుంతకల్లు టౌన్, అక్టోబర్ 28 ప్రభాత వార్త : మున్సిపల్ కార్మికుల సమస్యలు వరిష్కరించాలని కోరుతూ ఎఐటియుసి ఆధ్వర్యంలో శుక్రవారం కమీషనర్ బండి శేషన్నకు వినతిపత్రం అందచేశారు. అనంతరం ఆ సంఘం గౌరవాధ్యక్షులు వీరభద్రస్వామి మాట్లాడుతూ 60 సంవత్సరాలు నిండిన కార్మికుల వారసులకు వేతనాలు ఇవ్వాలన్నారు. మే నెల నుండి వేతనాలు ఇవ్వాలని కౌన్సిల్‌లో ఆమోదించారని కావునా వెంటనే వేతనాలు ఇవ్వాలని ఆయన కోరారు. ఒకటవ డివిజన్‌లో ఆప్‌కాస్ వర్కర్ మరియమ్మ వారసురాలిని విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే 2021 జనవరి ఆప్‌కాస్ వర్కర్లకు హెల్త్ అలవెన్సులు 6 వేల రూపాయలు చెల్లించాలని 18 సంవత్సరాల నుండి పనిచేసిన కాంట్రాక్ట్ కార్మికులు 30 మందిని రెండేళ్ల క్రితం నిలిపివేయడం జరిగిందని వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. కొంత మంది అధికారులు కార్మికుల పట్ల వేధింపులకు పాల్పడుతున్నారని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. వినతిపత్రం అందచేసిన వారిలో అధ్యక్ష, కార్యదర్శులు కొండయ్య, నరసయ్య, నాయకులు చిన్నా, నాగరాజు, రమణమ్మ, మహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి ప్రముఖ నాయకుడు గిరిమల్లప్ప మృతి

- మంత్రి శ్రీరాములు, ఎమ్మెల్యే నాగేంద్రలు సంతాపం

బళ్లారి, అక్టోబర్28, ప్రభాతవార్త ;



వాల్మీకి సంఘం అధ్యక్షుడు గిరిమల్లప్ప

అఖండ బళ్లారి జిల్లా వాల్మీకి నాయకుల విద్యాభివృద్ధి సంఘం జిల్లా అధ్యక్షుడు, మహర్షి వాల్మీకి గురుకులం అధ్యక్షుడు, కర్ణాటక రాష్ట్ర మహర్షి వాల్మీకి షెడ్యూల్డ్‌వర్గాల అభివృద్ధి సంస్థ, మాజీ మండలి అధ్యక్షుడు వి.ఎన్.గిరి మల్లప్ప(86) మృతిచెందారు. తన నివాసంలో గుండెపోటుతో ఆయన మరణించారు. గిరిమల్లప్ప మృతి సమాచారం తెలిసిన వెంటనే ఆయన నివాసానికి వాల్మీకి సమాజానికి చెందిన నాయకులు, ప్రముఖులు వందలాది మంది బంధుమిత్రులు చేరుకుని నివాళి అర్పించారు. జిల్లా ఇన్‌చార్జి మ ంత్రి బి.శ్రీరాములు, రూరల్ ఎమ్మెల్యే బి.నాగేంద్రలు గిరిమల్లప్ప మృతి సమాచారం తెలిసి దిగ్భ్రాంతి చెందినట్లు, ఆయన ఆత్మకు శాంతికలగాలని, కుటుంబ సభ్యులకు ఓదార్పునివ్వాలని భగవంతుడిని కోరుతున్నట్లు వేర్వేరు ప్రకటనల్లో వారు పేర్కొన్నారు. జిల్లాలో వాల్మీకి ప్రజల అభివృద్ధికి ఎంతగానో పాటుపడినట్లు, ఆయన అకాల మృతితో వాల్మీకి సమాజం మూగబోయిందని పలువురు సమాజం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. స్వతహాగా గిరిమల్లప్ప రంగస్థల కళాకారుడని, సుమారు 400కు పైగా నాటక ప్రదర్శనలు చేశారని, కొన్ని కన్నడ చలనచిత్రాల్లోనూ గిరిమల్లప్ప నటించారు. అహర్నిశలు వాల్మీకి సమాజాన్ని జాగృతి పరిచేందుకు శక్తివంచన లేకుండా శ్రమించిన మహావ్యక్తిగా గిరిమల్లప్పకు గౌరవం ఉంది. శైక్షణిక, రాజకీయ రిజర్వేషన్ల కోసం పోరాటం జరిపేవారని, స్థానిక మాజీ మంత్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అల్లం వీరభద్రప్ప, ఎం.దివాకర్‌బాబు, సంతోష్‌లాడ్, కె.సి.కొండయ్య, ఎన్.సూర్యనారాయణరెడ్డి, ఎం.ఎస్.సోమలింగప్ప, ఈ.తుకారామ్, జె.ఎస్.గణేష్‌లు నివాళులు అర్పించారు.

# 31న బళ్లారికి 'బనారస్' చిత్ర యూనిట్ రాక



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కన్నడ నజీర్

బళ్లారి, అక్టోబర్28, ప్రభాతవార్త ;

రాష్ట్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జమీర్‌అహ్మద్ తనయుడు జహేద్‌ఖాన్ నటించిన నూతన కన్నడ చలనచిత్రం 'బనారస్' యూనిట్ ఈనెల 31న బళ్లారికి రానున్నదని, ప్రతినిధి కన్నడ నజీర్ తెలిపారు. బళ్లారిలో పత్రికాగోష్టిలో మాట్లాడిన ఆయన చామరాజపేట ఎమ్మెల్యే జమీర్‌ఖాన్ వివిధ వ్యాపార రంగాల్లో సేవలందించిన వ్యక్తిగా, మాజీ మంత్రిగా కర్ణాటక ప్రజలకు తెలుసునని, తన కుమారుడు కన్నడ చలనచిత్ర నటుడిగా వెండితెరపై తెరంగేట్రం చేస్తున్నాడని, తొలిచిత్రంగా 'బనారస్' చిత్రం రూపొందుతున్నదని, ఐదు భాషల్లో నవంబర్ 4న సుమారు 250కి పైగా థియేటర్‌లలో చిత్రం విడుదలవుతున్నదని చెప్పారు. కన్నడ, హిందీ, మలయాళం, తెలుగు, తమిళం భాషల్లో విడుదలవుతున్నదని చెప్పారు. 31న ఉదయం చిత్రబృందం హెలికాప్టర్ ద్వారా బళ్లారికి చేరుకుంటుందని, శ్రీకనకదుర్గమ్మ దేవస్థానాన్ని సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న అనంతరం పునీత్‌రాజ్ కుమార్ విగ్రహానికి పూలమాలవేసి మోతీ సర్కిల్ వరకు చిత్రబృందం పాదయాత్ర చేపడుతుందని చెప్పారు.

# నెంబర్ ప్లేట్ లేని వాహనాలు పట్టుబడితే చర్యలు తప్పవు - ఎస్ఐ సాగర్



మాట్లాడుతున్న గార్లదిన్నె ఎస్ఐ సాగర్

గార్లదిన్నె, అక్టోబర్ 28 ప్రభాతవార్త

మండల పరిధిలో రహదారులలో ఎస్సై సాగర్ వాహనాల తనిఖీ చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగాఎస్సై సాగర్ మాట్లాడుతూ.. మండల పరిధిలో ఎక్కడైనా గాని ఎటువంటి రిజిస్ట్రేషన్లు లేకుండా, నెంబర్ ప్లేట్లు లేకుండా తిరిగే ద్విచక్ర ఇతర వాహనాలు పట్టుబడితే అవి ఎలాంటి వారివైనా సరే ఉపేక్షించబోమని వారిపైన తప్పనిసరిగా కఠిన చర్యలు తీసుకుంటామని అటువంటి వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని ఆయన గార్లదిన్నె మండల పరిధిలోని ద్విచక్ర వాహన దారులకు హెచ్చరికలు జారీ చేశారు. గతంలో ఆయన ఎక్కడ విధులు నిర్వహించినా అక్కడి అక్రమాలపై ఆయన ఉక్కుపాదం మోపడం శైలి అని, ఆయన నిజాయితీ వల్ల పనిచేసిన ప్రాంతాలలో ప్రత్యేక గుర్తింపు పొందడం జరిగిందని అలాంటి ఆయన లా అండ్ ఆర్డర్‌ను చక్క దిద్దడం గార్లదిన్నె మండలంలో ప్రత్యేక దృష్టి సారించడం మంచి రోజులు రాబోతున్నాయని కొందరు ప్రశంసలు, అభినందనలు తెలియజేస్తున్నారు.

06ATP27_06ATP27.qxd 28-10-2022 PM 08:54 Page 1



# కుట్టుమిషన్లు ఇస్తామని మహిళలకు కుచ్చుటోపి..!

- 22 మంది నుండి దాదాపు రూ.1.5 లక్షలు వసూళు
- మిషన్లు ఇవ్వకుండా ఏడాది కాలంగా మాయమాటలు
- పోలీసులను ఆశ్రయించిన డబ్బు కట్టిన కొందరు మహిళలు
- వందల్లో బయటకురాని మోసపోయిన బాధితుల సంఖ్య


పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ టి.పి.వెంకటస్వామితో గోడు వెళ్లబోసుకొంటున్న మోసపోయిన మహిళలు



డబ్బు కట్టించుకొని ఇచ్చిన రసీదు

**ఉరవకొండ, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** బహిరంగ మార్కెట్ కంటే తక్కువ ధరకే కుట్టుమిషన్లు ఇస్తామని నమ్మ బలికి ఉరవకొండ పట్టణానికి చెంది న 22 మంది మహిళలు ఒక్కో క్కరి నుండి 3,000 రూపాయలు మొదలు 6,700 వరకు వసూళు చేసుకొ ని మిషన్లు ఇవ్వకుండా ఏడాది కాలంగా అప్పుడు, ఇప్పుడంటూ మభ్య పెడు తున్న ఒక బోగస్ సంస్థ గుట్టును రట్టు చేశారు పట్టణానికి చెందిన బాధిత మహిళలు. సదరు సంస్థపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని బాధిత మహిళలు పోలీసులను ఆశ్రయించడంతో వ్యవహారం బయట పడిం ది. బాధిత మహిళలు పోలీసులకిచ్చిన పిర్యాదు మేరకు వివరాల్లోకి వెళితే.. పీపుల్స్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ పేరుతో గుత్తి మండల కేంద్రంగా నడుస్తున్న ఒక సంస్థ తక్కువగా ధరకే కుట్టుమిషన్లు ఇస్తామని రెక్కాడితేగాని డొక్కాడని పేద కుటుంబాలకు చెందిన మహిళలను టార్గెట్ చేసుకొంది. టార్గెట్‌కు తగ్గట్టుగా 22 మంది మహిళలు ఒక్కొక్కరి నుండి చిన్న, పెద్ద కుట్టుమిషన్లు ఇస్తామని 3,000 రూపాయల నుండి 6,700 రూపాయల వరకు సదరు సంస్థ ప్రతినిధులంటూ వచ్చిన మహేష్, లక్ష్మినరసమ్మ, ధనుంజయ, చందు, కుమార్‌లు డబ్బులు వసూళు చేసుకున్నారు. కుట్టుమిషన్లు ఇస్తామని చెప్పి నెలలు గడిచిపోతున్నా ఎలాంటి స్పందన లేకపోవడంతో నిలదీయడంతో వారు మోహం చాటేస్తూ వచ్చారు. దీంతో చేసేదేమీలేక బాధిత మహిళలు రమాదేవి, గీతాదేవి, వరలక్ష్మి, మాధవి, సత్యవతి, సులోచన, త్రిపుర తదితరులు పోలీసులను ఆశ్రయించారు. దీంతో ఎస్ఐ టి.పి.వెంకటస్వామి సదరు సంస్థ ప్రతినిధులకు ఫోన్ చేసి స్టేషన్‌కు రప్పించినట్లు తమదైన శైలిలో విచారిస్తున్నట్లు సమాచారం. కాగా ఈ స్కాంలో బాధితుల సంఖ్య భారీగా ఉన్నట్లు తెలుస్తోంది. బాధితుల్లో కొందరు 20 నుండి 30 కుట్టుమిషన్ల కోసం పెద్దమొత్తాలు చెల్లించినట్లు సమాచారం. మోసపోయిన వారిలో కేవలం 10శాతం బాధితులు మాత్రమే పోలీసులను ఆశ్రయించినట్లు తెలుస్తోంది. కాగా ఈ బోగస్ వ్యవహారం మొత్తం తాడిపత్రి కేంద్రంగా నడుస్తోందని సదరు బోగస్ సంస్థకు చెందిన వ్యక్తి ఒకరు ఈ లావాదేవీలకు సూత్రదారని సమాచారం. విషయం బయటకు పొక్కకుండా చూసుకోవడానికి సదరు వ్యక్తి తమ ప్రతినిధులతో సమాజానికి వాస్తవాలు తెలియజేసి మరికొందరు మోసపోకుండా చైతన్యపర్చాల్సిన బాధ్యత కల్గిన కొందరికి విందులు ఇచ్చి వేలాది రూపాయల డబ్బులు ముట్టజెప్పినట్లు విశ్వసనీయవర్గాల సమాచారం.

## విద్యార్థినిను చంపుతానని బెదిరించి చెవి కమ్మలు, కాళ్ల పట్టీలు అపహరణ..!

- ఉరవకొండలోని జెడ్పీ సెంట్రల్ ఉన్నత పాఠశాలవద్ద ఘటన
- పోలీసుల అదుపులో నగలు తీసుకెళ్లిన విద్యార్థిని సమీప బంధువు


విలేఖరులకు వివరాలు తెలియజేస్తున్న 8వ తరగతి విద్యార్థిని

**ఉరవకొండ, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** పాఠశాల నుండి ఇంటర్‌వెల్ సమయంలో బయటకు వచ్చిన విద్యార్థినిను చంపుతానని బెదిరించి ఆమె ధరించిన బంగారు చెవి కమ్మలు, వెండి కాళ్ల పట్టీలను ఎత్తుకెళ్లిన ఘటన శుక్రవారం ఉదయం పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ సెంట్రల్ ఉన్నత పాఠశాల వద్ద చోటు చేసుకొంది. విద్యార్థిని పోలీసులకు తెలిపిన మేరకు వివరాల్లోకి వెళితే...మండల పరిధిలోని రాయంపల్లి గ్రామానికి చెందిన చెందిన విద్యార్థిని పట్టణంలోని జెడ్పీ సెంట్రల్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుకుంటే పాఠశాలకు పక్కనేగల ఎస్సీ బాలికల హాస్టల్‌లో ఉంటోంది. ఉదయం 10 గంటల సమయంలో ఇంటర్‌వెల్ విడిచిన తరువాత తన స్నేహితురాలితో కలిసి బయటికి వచ్చిన విద్యార్థినిను పట్టణానికి చెందిన ఒక వ్యక్తి బెదిరించి ఆమె ఒంటిపైవున్న బంగారు చెవి కమ్మలు, వెండి కాళ్ల పట్టీలను ఎత్తుకెళ్లిపోయాడు. దీంతో బాధిత విద్యార్థిని విషయాన్ని తన సమీప బంధువుకు చెప్పడంతో అతని వెంట పోలీస్ స్టేషన్‌కు వచ్చి జరిగిన విషయాన్ని పోలీసులకు వివరించింది. తొలుత పొంతలేని విధంగా ఇద్దరు వ్యక్తులు బైకుపై వచ్చి బెదిరించి నగలు తీసుకెళ్లారని కట్టుకథను చెప్పిన విద్యార్థిని ఆ తరువాత పోలీసుల విచారణలో వాస్తవాన్ని చెప్పింది. దీంతో ఎస్ఐ టి.పి.వెంకటస్వామి నేతృత్వంలోని పోలీసుల బృందం రంగంలోకి దిగి విద్యార్థిని నగలు తీసుకెళ్లిన వ్యక్తిని గుర్తించి అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తీసుకురాగా అతను సదరు విద్యార్థినికు వరుసకు మేనమామ అవుతాడని వెల్లడైంది. మేనమామే సదరు విద్యార్థికు ఇదివరకు నగలను ఒక శుభకార్యంలో ఇచ్చాడని ఇప్పుడు డబ్బు అవసరమై బెదిరించి లాక్కొన్నాడని నిర్ధారైంది. ఉదయం ఈ ఘటన చోటు చేసుకున్న వెంటనే పోలీసులు పట్టణంలో డెకాయిట్ ముఠా ఏమైనా వచ్చిందేమోనని తీవ్ర ఆందోళనకు గురయ్యారు. తరువాత బెదిరించి నగలు ఎత్తుకెళ్లింది విద్యార్థిని సమీప బంధవేనని తేలడంతో ఊపిరి పీల్చుకున్నారు. బాధిత విద్యార్థిని తల్లివద్ద ఉంటుండగా తండ్రి లేదని కొన్నేళ్ల క్రితమే తల్లిని వదిలేశాడని సమాచారం. ఈ విషయమై ఎస్ఐ టి.పి.వెంకటస్వామి వివరణ కోరగా బాధిత విద్యార్థిని తల్లి పిర్యాదు చేస్తే కేసు నమోదు చేస్తామన్నారు.

## 30న హాలుకూరులో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

**అమరాపురం, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** మండల పరిధిలోని హాలుకూరు గ్రామం నందు ఈనెల 30వ తేదీ ఆదివారం మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించనున్నట్లు వాల్మీకి సేవా సమితి సభ్యులు తెలిపారు. ఈకార్యక్రమంలో భాగంగా స్వామివిగ్రహానికి అభిషేకం, మహామంగళ హారతి పూజలు నిర్వహించడంతోపాటు మధ్యాహ్నం 3 గంటలకు స్వామి వారిని పూలతో అలంకరించి వెండి పల్లకిలో దీపారాధన కార్య క్రమాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా అనంతపురం,సత్యసాయి జిల్లాల ప్రముఖ నాయకులు ఎంపి తలారి రంగయ్య, వాల్మీకి పీఠాధిపతులు సంజయ్‌కుమార్ స్వామిజీ, జిల్లా పరిషత్ చైర్మన్ బోయగిరిజమ్మ, ఎంపి గోరంట్ల మాదవ్, ఎమ్మెల్యే డాక్టర్. తిప్పేస్వామి, మాజీ మంత్రి రఘువీరారెడ్డి, మాజీ మంత్రి హెచ్‌వి. నర్సేగౌడ్, మాజీఎమె ్మల్సీ గుండుమల తిప్పేస్వామి, మాజీ ఎమ్మెల్యేలు సుధాకర్, వైటి ప్రభాకర్‌రెడ్డి, ఎం. ఈరన్న, రాష్ట్ర వాల్మీకి సేవాధళ్ అధ్యక్షులు అంబికా లక్ష్మీనారాయణతోపాటు వివిధ ప్రాంతాల నుంచి ముఖ్య నాయకులు, అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు హాజరవుతున్నట్లు వారు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు 258 మంది

**అగళి, అక్టోబర్ 28 ప్రభాతవార్త**

పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ఎ న్నిక త్వరలో అంటే మార్చి నెలలో జరగనుంది. అందులో భాగంగా గతంలో డిగ్రీ ఉత్తీర్ణులైన వారు, డిప్లొమో పాసైన వారు ఓటర్ల నమోదు చేసుకున్న అవి చెల్లవని ఆ జాబితా లేదని నూతనంగా పాతవారైనా సరే గ్రాడ్యుయేట్స్ 2019లో ఉత్తీర్ణులైన గ్రాడ్యుయేట్స్ డిప్లమో ఉత్తీర్ణులైన వారు ఇప్పటికీ ఆన్‌లైన్‌లో 258 మంది ఓటరు నమోదు చేసుకున్నట్లు తహశీల్దారు జీలాని తెలిపారు. ఓటరు నమోదుకు వచ్చే నెల 7వ తేది చివరి రోజు కావున,ఓటరు నమోదు కాని వారు సత్వరమే ఈ జాబితాలో పేర్లు నమోదు చేయించుకోవాలని తెలిపారు.

## వరల్డ్ జూడో డే సెలబ్రేషన్స్


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఫిజికల్ డైరెక్టర్

**రామగిరి, అక్టోబర్ 28 ప్రభాత వార్త :** రామగిరి ఉన్నత పాఠశాలలో వరల్డ్ జూడో డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం మాట్లాడుతూ.. జూడో అనేది జపనీస్ యుద్ద క్రీడ, మార్షల్ ఆర్ట్స్ జూడో క్రీడను కానుజి గోరో అనేటువంటి వ్యక్తి దీనిని కనుగొనడం జరిగిందని, జూడో అనేది ఎక్కువగా జపాన్ జర్మనీ దేశాలలో ప్రతి పాఠశాలలోనూ ప్రాక్టీస్ చేసేవారని, అదే కోవలో మన భారతదేశంలో కూడా జాతీయ స్థాయిలో రాష్ట్రస్థాయిలో జిల్లా స్థాయిలో అంతేనే గ్రామ గ్రామాన ఈ జూడో గేమ్ అనేది వ్యాపించిందని, ముఖ్యంగా ఆడ పిల్లలకు సమాజంలో ధైర్యంగా జీవించడానికి ఉపయోగపడుతుంది. చైనీస్ జూడో కుస్తీ, కరాటే, కుంఫు,మల్లయోధుల క్రీడా ఇవన్నీ ఒకే కోవకు చెందినవని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో భాగంగా ఉన్నపాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రమీళ, ఫిజికల్‌డైరెక్టర్‌కోటప్ప,పాఠశాలసిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన కార్యనిర్వాహక కమిటీ నియాకమం

**ధర్మవరం టౌన్, అక్టోబర్ 28 ప్రభాతవార్త:** ధర్మవరం నియోజకవర్గ జనసేన కార్యనిర్వాహక కమిటీలను ఎంపిక చేశారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూధనరెడ్డి ఈ మేరకు కమిటీలను శుక్రవారం ప్రకటించారు. పట్టణ కమిటీలో బెస్త శ్రీనివాసులు, అడ్డగిరి శ్యాం కుమార్, కొటికి రామాంజనేయులు, పేరూరు శ్రీనివాసులు, కొప్పల నాగభూషణ, నీలూరు లక్ష్మినారాయణ, పత్తి శ్రీరాంరెడ్డి, హైదరాబాద్ షఫి, దేరంగుల రాజ్ ప్రకాష్, కెలావత్ నాయుడు, బిల్లేనంద, సాకే గంగాధర్, పోతిరెడ్డి శ్రీనాథ్‌రెడ్డి, తలారి ప్రతాప్, రామగౌని వెంకటేష్, తులువ దామోదర్, టోపీ సాబ్, మల్లిమీదమోహన్ నాయుడులు ఉన్నారు. **రూరల్ మండల కమిటీ:** దాసరి రామాంజనేయులు, నాగసుధాకరరెడ్డి, బండ్ల చంద్రశేఖర్, గిరక చిరంజీవి, అప్పిరెడ్డిగారి జయరాంరెడ్డి, బసిరెడ్డిగారి శివశంకరరెడ్డిలను ఎంపిక చేశారు. ఈ సందర్బంగా చిలకం మధుసూధనరెడ్డి మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతానికి ఈ కమిటీలు కృషి చేస్తాయన్నారు. నియోజకవర్గంలో జరిగే పార్టీ కార్యక్రమాల నిర్వహణకు ఈ కమిటీలు పనిచేస్తాయని తెలిపారు. నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలను సమన్వయం చేసుకుని పార్టీ కార్యక్రమాలనిర్వహణ బాద్యతను ఈ కమిటీలు తీసుకుంటాయని తెలిపారు.

## బాధితులకు ఆర్థిక సహాయం


ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**రామగిరి, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** మండలంలో సిఆర్‌పిగా పనిచేస్తున్న గాయత్రి భర్త అనారోగ్య కారణంగా ఇటీవల మరణించారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల ఉపాధ్యాయులు వారి మరణం పట్ల నివాళులు అర్పిస్తూ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ గాయత్రికి ఆర్థిక పరంగా చేయూతనిస్తూ మండల ఉపాధ్యాయులు, 75000 రూపాయలు అందజేయడం జరిగింది. స్పందించి సాయం అందించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

## మనోవికాస కేంద్రాన్ని తనిఖీ చేసిన అధికారులు


బుద్దిమాంద్యం చిన్నారులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

**బత్తలవల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** ఆర్డీటి సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న మనోవికాస కేంద్రాన్ని అధికారుల తనిఖీ చేశారు. శుక్రవారం జిల్లా ప్రొబెషనరి కార్యాలయం వారి ఉత్తర్వుల మేరకు మండలకేంద్రంలో ఆర్డీటి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మనోవికాస కేంద్రంలో(చైల్డ్ కేర్ ఇన్సిట్యూషన్)లను తనిఖీ చేశారు. ఈ సందర్బంగా డిసిపిఓ సుబ్రమణ్యర మాట్లాడుతూ బుద్ధిమాంద్యం కలిగిన విద్యార్దులకు సంస్ధ అనేక సౌకర్యాలు కల్పించిందన్నారు. వారికి ఆటలు, విద్య, ఆరోగ్యం పట్ల సంస్ధ ప్రత్యేక చొరవ చూపిస్తోందన్నారు. అనంతరం కేంద్రంలోని విద్యార్దులతో అక్కడ అందిస్తున్న సేవలు, సౌకర్యాలు, ఏవైనా సమస్యలున్నాయా అని అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిపిఓ, చైర్‌పర్సన్ సిడబ్ల్యూసి రామలక్ష్మి, సిడిపిఓ లక్ష్మి, వైద్యాధికారిణి తేజశ్రీ, ఏఎన్ఎం రాధ, ఎంఎల్‌హెచ్‌పి, ఆర్డీటి సిబ్బంది పాల్గొన్నారు.

## పచ్చిమేతతో పాలదిగుబడి పెరుగుతుంది

**పశుసంవర్ధక శాఖ డిడి చంద్రశేఖర్**


పాడి రైతులకు అవగాహన కల్పిస్తున్న డిడి చంద్రశేఖర్

**బత్తలవల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** పాడి రైతులు పచ్చిమేతను పశువులకు అందిస్తే పాలది గుబడి పెరగడమే కాకుండా దాణా ఖర్చు తగ్గుతుందని పశు సంవర్ధకశాఖ డిడి డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం మండలంలోని పోట్లమర్రి గ్రామంలోని ఆర్బీకేలో పశు విజ్ఞానబడి కార్యక్రమంలో భాగంగా పాడిరైతులకు ఏడి శ్రీనివాసులు ఆధ్వర్యంలో పశుగ్రాసాల ప్రాముఖ్యత గురంచి అవగాహన సదస్సును ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హజరైన డిడి మాట్లాడుతూ పశువులకు పచ్చిమేత వేయడం వలన దాణా ఖర్చు తగ్గించడంతో పాటు ఖర్చులు తగ్గించుకోవచ్చునన్నారు. ప్రభుత్వం అందించే సబ్సీడీ గడ్డివిత్తనాలను పొలంలో చల్లుకుని పచ్చిమేతను పండించుకోవచ్చునన్నారు. పశువైద్యశాలలో సమీకృత దాణా కేజి రూ. 6.50లకు ఇస్తున్నారని, అవసరైన వారు ఆర్బీకేలలో ధరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. వర్షాలు బాగా కురిసాయని, నీటి వసతి కలిగిన రైతులు సూపర్ నేపియర, రెడ్ నేపియర్ రకాలు సాగుచేసుకుంటే మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సురేష్, రైతులు పాల్గొన్నారు.

## అప్పుల బాధ తాళలేక యువరైతు ఆత్మహత్య


ఆత్మహత్య చేసుకున్న మల్లికార్జున

**పావగడ, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** పావగడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని చెన్నమరెడ్డి హల్లి గ్రామానికిచెందిన మల్లికార్జున (26) అనే యువరైతు గురువారం రాత్రి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నసంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు చెన్నమరెడ్డి హల్లికి చెందినమల్లికార్జున అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతునికి పీఎల్డి బ్యాంకులో 70వేలు తన పొలంలో బోరు వేయించాలని పరిచయస్తుల దగ్గర 3లక్షలు అప్పు చేసినట్లు తెలిపారు. ఈ మధ్య కాలంలో కురిసిన అధిక వర్షాలతో తన పొలంలో పెట్టిన మిరప పంట కూడా పూర్తిగా దెబ్బతినడంతో పెట్టిన పెట్టుబడి కూడా చేతికి అందక పోవడంతో అప్పులు ఎలా తీర్చాలో దిక్కుతోచని స్థితిలో ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుని భార్య నాగమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతునికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## రొప్ప గ్రామ పంచాయితీ పిడిఓను బదిలీ చేయాలని పంచాయితీ మెంబర్ ధర్నా


నిరసన తెలియజేస్తున్న దృశ్యం

**పావగడ, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** తాలూకాలోని రొప్ప గ్రామ పంచాయితీ పిడిఓ రవి జామగొండను బదిలీ చేయాలని బొమ్మ తనహళ్లి గ్రామ పంచాయితీ మెంబర్ సంజెవాణి హనుమంతరాయప్ప డిమాండ్ చేశారు. శుక్రవారం పంచాయితీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమంతరాయప్ప మాట్లాడుతూ.. పంచాయితీలో జరిగిన అవ్యవహారంపై తనిఖీ చేయాలని తాలూకా పంచాయితీ ఈవోకు రెండు సార్లు వినతిపత్రాలను ఇచ్చామని అయినా ఇంత వరకు తనిఖీ చేయలేదని ఆరోపించారు. ఇంతకు మునుపు ఉన్న అధ్యక్షునిపై అవిశ్వాసం పెట్టినప్పుడు అప్పటి ఇన్‌చార్జిగా ఉన్న ఉపాధ్యక్షురాలు సాలమ్మ దృష్టికి తీసుకురాకుండానే పిడిఓ వివిధ అభివృద్ధి పనుల పేరిట 21 లక్షలు డ్రా చేసినట్లు ఆరోపించారు. ఇళ్ల నిర్మాణాలకు కూడా ఇంతవరకు బొమ్మ తనహళ్లి గ్రామంలో వర్క్ ఆర్డర్ ఇవ్వలేదని ఆరోపించారు. పంచాయితీ మెంబర్ అంటేనే చులకనగా చూస్తారని విలువే లేకుండా పోయిందని ఆవేదన వ్యక్త పరిచారు. పంచాయితీలో జరిగిన అవ్యవహారంపై తనిఖీ చేసే వరకు ధర్నా కొనసాగిస్తామన్నారు. రెండు మూడు రోజుల్లో తనిఖీ చేయకపోతే ఆమరణనిరాహార దీక్ష చేపడుతామని హెచ్చరించారు. హనుమంతురాయప్పకు మద్దతుగా మరి కొంతమంది ధర్నాలో పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

- ఎంక్యూఏ గ్లోబర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




రక్తదానం చేస్తున్న సోమందేపల్లి ఎస్సై ,మాట్లాడుతున్న అడిషనల్ ఎస్పీ

**పెనుకొండ, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివని శ్రీ సత్యసాయి జిల్లా అడిషనల్ ఎస్పీ కెవిఆర్ ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దీనోత్సవం సందర్భంగా ఎంక్యూఏ గ్లోబల్ ట్రస్టు ఆధ్వర్యంలో రక్తదానశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ ఎ స్పీ పెనుకొండ డిఎస్పీ రమ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నాన్రు. రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా దాతలు వచ్చి రక్తదానం చేశారు. అదే విధంగా పోలీసు సిబ్బంది రక్తదానం చేశారు. పెనుకొండ ఎస్సై రమేష్‌బాబు, సోమందేపల్లి ఎస్ఐ సురేష్ తదితర పోలీస్ సిబ్బంది ఈ రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. ట్రస్టు చైర్మన్ ఖలీముల్లా ఈ కార్యక్రమం చేపట్టారు.

## విద్యుత్‌షాక్‌కు యువకుడు బలి


విద్యుత్‌షాక్‌తో మృతిచెందిన గోపాల్

**పావగడ, అక్టోబ్ర్ 28 ప్రభాతవార్త :** పావగడ తాలూకా క్యాతగానచెరువు గ్రామ సమీపంలో ఉన్న సోలార్ పార్క్ అవాద్ ప్లాంట్‌లో విద్యుత్ షాక్‌తో గోపాల్(22) అనే యువకుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు చిక్కహళ్లి గ్రామానికి చెందిన గోపాల్ అవాద్‌ప్లాంట్‌లో టెక్నీషియన్‌గా పనిచేస్తున్నట్లు తెలిపారు. ప్లాంట్‌లో పనిచేస్తుండగా ప్యానెల్‌లు తడిగా ఉండడంతో విద్యుత్ షాక్ తగిలి మృతిచెందినట్లు తెలిపారు. సంఘటన స్థలానికి తిరుమణి పోలీసులు చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## ఈ క్రాప్ బుకింగ్‌పై తహశీల్దారు సూపర్ చెక్


సూపర్ చెక్ చేస్తున్న తహశీల్దారు జీలాని

**అగళి, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** మండలంలో పంట నమోదు వివరాలను, ఆయా రైతు భరోసా కేంద్రాల ద్వారా గత నెల రోజులుగా మండలంలో జరుగుతోంది. వీఆర్ఓ లాగిన్ ద్వారా తహశీల్దారు లాగిన్‌కు రైతుల పంట నమోదు వివరాలు అందాయని, వాటిని సర్వే నెంబర్లు, భూముల వివరాలు రైతుల పేర్లు, విస్తీర్ణం సరి చూసి తహశీల్దారు జీలాని, డిప్యూటీ తహశీల్దారు సుబ్బారావు, ఆర్ఐ గుర్రన్న, కార్యదర్శిలు సూపర్ చెక్ చేశారు. అనంతరం జెడి లాగిన్‌కు వెళ్లి అనంతరం అగ్రికల్చర్ కమిషనర్ లాగిన్‌కు వెళ్తుందని ఇదే ఫైనల్ అని వారు తెలిపారు.

## మొరాయించిన 108 వాహనం

- పట్టించుకోని అధికారులు.. ఇబ్బంది పడుతున్న రోగులు



చెట్టు కింద నిల్వ ఉంచిన 108 వాహనం

**మడకశిర టౌన్, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు ప్రమాదాలు సంభవించినప్పుడు 108 వాహనాల ద్వారా సకాలంలో ప్రభుత్వ ఆసుపత్రికి చేర్పించి వైద్య చికిత్సలు అందించడానికి సులువుగా ఉన్న 108 వాహనాలు మడకశిర నియోజకవర్గంలో మూలన పడుతున్నాయి. ముఖ్యంగా నియోజకవర్గంలోని ఐదు మండలాలకు ఐదు 108 వాహనాలు సేవలు ఉన్నాయి. అందులో మడకశిర, గుడిబండ, వాహనాలు పూర్తిగా దెబ్బతినడంతో వాటిని మరమ్మత్తు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. గుడిబండ మండలానికి చెందిన వాహనం టైర్లు గేర్ బాక్స్ బాగా దెబ్బతినడంతో అనంతపురం తీసుకెళ్లారు. కానీ నేటికిని రాలేదు. మడకశిర మండలానికి చెందిన వాహనం టైర్లు దెబ్బతిని చెట్టుకిందకు తోసేశారు. మిగిలిన మూడు వాహనాల్లో రొళ్ల మండల వాహనం కూడా ఇదే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా అతిపెద్దమండలం అయిన నియోజకవర్గ కేంద్రమైన మడకశిరలో మాత్రం 108 వాహనం లేకపోవడంతో రోగులు నానా ఇబ్బందులు పడి ఆసుపత్రికి చేరాల్సిన పరిస్థితి ఉంటుంది. దీనికి తోడు మడకశిర ప్రాంతంలో రోడ్లు ఎక్కడ చూసినా గుంతల మయంగా అధ్వానంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇతర వాహనాలు సైతం తీసుకుని రావాలంటే సమయం కూడా ఆలస్యం అవుతోంది. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి దెబ్బతిన్న వాహనాలను మరమ్మత్తు చేసి వెంటనే ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. మరోవైపు మడకశిర ప్రభుత్వ ఆసుపత్రి 100 పడకల ఆసుపత్రిగా పేరు చెబుతున్నారే తప్పా సౌకర్యాలు మాత్రం శూన్యంగా కనిపిస్తుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

## శ్రీ దుర్గాభవాని ఆలయంలో ప్రత్యేక పూజలు

**ఉరవకొండ, అక్టోబర్ 28 ప్రభాతవార్త**

పట్టణంలోని శ్రీ దుర్గాభవాని ఆలయంలో శ్రీ శుభకృత్ నామ సంవత్సరం కార్తీక తొలి శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు కొనసాగాయి. ప్రాతఃకాలంలో అమ్మవారి మూలవిరాట్‌కు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేకంగా ముస్తాబు చేసి పూజలు జరిపారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన వందలాది మంది భక్తులు అమ్మవారి దివ్యమంగళ స్వరూపాన్ని దర్శించుకొని అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించగా ఆలయ కమిటీ వారికి తీర్థప్రసాదాలు పంచి పెట్టింది.

## కలిపి గ్రామంలో ఘనంగా తెప్పోత్సవం

-భక్తులతో కిటకిటలాడిన కలిపి గ్రామం


తెప్పోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**రొద్దం, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కలిపి గ్రామం చివారులో ఉన్న చెరువు 14 సంవత్సరాల తరువాత వర్షపు నీటితో నిండి మరువ పారడంతో గ్రామ పెద్దలు ముత్యామ్మ దేవి తెప్పోత్సవ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా కలిపి, మరవపల్లి, శేషాపురం, బుదిపల్లి గ్రామాల ప్రజలు, భక్తాదులు కలిపి గ్రామంలో నిర్వహిస్తున్న ముత్యాలమ్మ అమ్మోరును దర్శించుకుని కలిపి చెరువు మారువ వద్ద పారుతున్న గంగాజలంలో పూలు, పసుపు, కుంకుమ టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామంలో నిర్వహించిన ముత్యాలమ్మ, తెప్పోత్సవ పూజలకు పెద్ద ఎత్తున గ్రామాల ప్రజలు, భక్తాదులు పాల్గొనడంతో భక్త జనసంద్రంగా వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా వివిధ గ్రామాల ప్రజలు ముత్యాలమ్మ అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు తీరు ్చకున్నారు.

## ఐక్య మత్యంతో దేవాలయ నిర్మాణమును పూర్తి చేయండి

**రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి**


మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సన్మానిస్తున్న దృశ్యం

**అమరాపురం, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** మండల పరిధిలో గొల్లమారన్నపల్లి గ్రామం నందు గ్రామ దేవతలు రంగనాథస్వామి, చిత్రలింగేశ్వరస్వామి, వేణుగోపాలస్వామి ప్రధాన ద్వారముల ప్రతిష్టాపన కార్యక్రమంతోపాటు దిపావళి సందర్భంగా పాలు పోసే కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి శుక్రవారం ముఖ్య అతిథులుగా విచ్చేసారు. ఈసందర్భంగా గ్రామంలోని మహిళలు, దేవాలయానికి చెందిన పెద్దలు, గౌగ్రూ పూజారులు, యజమాను పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం దేవతామూర్తుల నూతన దేవాలయం నందు ప్రధాన ద్వారముల ప్రతిష్టాపన కార్యక్రమంలో గుండుమల తిప్పేస్వామి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఐక్య మత్యంతో దేవాలయనిర్మాణానికి గొల్లమారన్నపల్లి ప్రజలు కృషి చేయడం అభినందనీయమన్నారు. గ్రామంలో కలిసికట్టుగా ఎన్నో ఏళ్ల పురాతన చరిత్ర కలిగిన దేవాలయాలను నిర్మాణానికి నోచుకోవడంతో గ్రామపెద్దలను అభినందించారు. త్వరలోదేవాలయ నిర్మాణాలను పూర్తి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. గ్రామ పెద్దలు, దేవాలయ ప్రముఖులు మాజీ ఎమ్మెల్సీ ్స తోపాటు మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, రొళ్ల టిడిపి నాయకులు గురుమూర్తి, మాజీ ఎంపిపిలు కృష్ణమూర్తి, రామిరెడ్డి, స్థానిక టీడీపీ నాయకులు కుమారస్వామి, రామచంద్రప్ప లోకేష , చిత్తప్ప, శివకుమార్, డాక్టర్ శివానంద్, ఎస్సీ సెల్ అధ్యక్షులు జయకుమార్, రఘు, నవీన్ చిక్కన్న తదితరులను ఘనంగా సన్మానం చేశారు. అలాగే హేమావతిలో లక్కమ్మ దేవి దేవాలయాన్ని మాజీ ఎమ్మెల్సీ సందర్శించారు. రంగనాథస్వామి ఉత్సవ మూర్తిని భక్తులు ప్రధాన వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. విచ్చేన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో అమరాపురం, గుడిబండ మండలాలతో పాటు కర్నాటక రాష్ట్రం నుంచి అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్దలతో దేవాలయ నిర్మాణాన్ని పూర్తి చేయండి

**మాజీ మంత్రి ఎన్.రఘువీరారెడ్డి**


కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి రఘువీరారెడ్డి దృశ్యం

**అమరాపురం, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** మండల పరిధిలో గొల్ల మారెన్న పల్లి గ్రామం నందు రంగనాథస్వామి, చిత్రలింగేశ్వరస్వామి, వేణుగోపాల స్వామి దేవతామూర్తుల ఆలయ నిర్మాణంలో భాగంగా ప్రధాన ద్వారాల ప్రతిష్టాపన కార్యక్రమాలకు మాజీ మంత్రి రఘువీరారెడ్డి ముఖ్య అతిథులుగా శుక్రవారం విచ్చేసారు. ఈసందర్భంగా గ్రామంలోని మహిళలు మాజీ మంత్రి రఘువీరారెడ్డికి పూర్ణ కుంభ స్వాగతాన్ని దేవాలయానికి చెందిన గ్రామ పెద్దలు గౌగ్రూలు, పూజారులు యజమానుల సమక్షంలో స్వాగతంపలికారు. అనంతరం ప్రధాన ద్వారం వద్ద విశేష పూజలు నిర్వహిం చారు. ఈసందర్భంగా రఘువీరారెడ్డి మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో దేవాలయ నిర్మాణాన్ని పూర్తి చేయాలని గ్రామ పెద్దలకు పిలుపు నిచ్చారు. టిటిడి ఆధ్వర్యంలో దేవతామూర్తుల విగ్రహాలను అందించడానికి కృషి చేస్తానని అదే విధంగా ధర్మస్థల మంజునాథస్వామి ట్రస్ట్ ద్వారా కూడా సహాయ సహకారాలు అందించడానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా దేవాలయానికి సంబంధించిన ముఖ్యులు మాజీ మంత్రితోపాటు కాంగ్రెస్ నాయకులు చంద్రమౌళి, మాజీ సర్పంచ్ నరసింహాప్ప, మాజీ ఎంపిటిసి రంగారెడ్డి, మాజీ డీలర్ చిత్తప్ప, డీలర్ రంగనాథ్, శివన్న చిక్కన్న తదితరులను ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా హేమావతిలోని లక్కమ్మ దేవాలయాన్ని మాజి మంత్రి రఘువీరారెడ్డి సందర్శించారు.

## ఆర్టీసి బస్టాండ్‌లో పెచ్చులు ఊడిపడి ఇరువురు మహిళలకు తీవ్రగాయాలు


ఆర్టీసి బస్టాండ్‌లో పెచ్చులు ఊడిన దృశ్యం

**గుత్తి, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** గుత్తి ఆర్టీసి బస్టాండ్ ప్రాంగణంలో శుక్రవారం 5,6వ స్టాండ్లలో పైకప్పు పెచ్చులు ఊడి పెల్లలు మీదపడడంతో కర్నూల్ జిల్లాకు చెందిన ఇరువురు మహిళా ప్రయాణీకులు తీవ్రంగా గాయపడ్డారు. ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు ఎమ్మిగనూరు నుండి వచ్చిన సుధారాణి అనే మహిళ, మద్దికేర మండలం మధుఅనంతపురం గ్రామానికి చెందిన మహిళ బస్సు కోసం వేచి వుండగా ఈ సంఘటన చోటు చేసుకుంది. ఊహించని రీతిన పెల్లలు తలపై పడడంతో ఇరువురు గాయపడ్డారు. వారిని స్థానికంగా ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించి అనంతరం మెరుగైన వైద్యం కోసం జిల్లా కేంద్రానికి తరలించారు. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా వుంది. కాగా దశాబ్దాల చరిత్ర కలిగిన ఆర్టీసి బస్టాండ్‌లో వాణిజ్య కార్యకలాపాల నిమిత్తం ఉన్న స్థలాలను లీజుకు ఇచ్చిన ఆర్టీసి అధికారులు ఆదాయాన్ని పొందుతున్నారే తప్పా సంస్థ ద్వారా అందులో పది శాతం కూడా ప్రయాణీకుల సౌకర్యాల కోసం వినియోగించడంలేదని ఆరోపిస్తున్నారు. కేవలం ఆర్టీసి ఆదాయం పెంపు పట్ల వున్న శ్రద్ధ ప్రయాణీకుల క్షేమం కొరకు, సౌకర్యాల ఏర్పాటు పట్ల లేదని ప్రయాణీకులు విమర్శిస్తున్నారు. ఈ సంఘటనపై ఇన్‌చార్జ్ డిపో మేనేజర్ నారాయణస్వామి మాట్లాడు తూ సంఘటన జరిగిన వ్యవహారం పట్ల ఆరా తీస్తున్నామని ఇప్పటి వరకు పూర్తి సమాచారం లేదన్నారు. ఏది ఏమైనప్పటికి ఇటీవల కాలంలో బస్టాండ్‌లో ప్రయాణీకుల కనీస సౌకర్యాలు కరువయ్యాయి.


ప్రయాణీకులు గాయపడిన దృశ్యం

07ATP28_07ATP28.qxd 29-10-2022 AM 12:07 Page 1



# జగనన్న పాలనలో ఇంటివద్దకే సంక్షేమ పథకాలు

## - ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నాం - ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి

తనకల్లు, అక్టోబర్ 28, ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని బొంతలపల్లి గ్రామ సచివాలయంలోని పూలకుంటపల్లి, పాల్యంవారిపల్లి, చెంద్రాయునిపల్లి, చెంద్రాయునిపల్లి కాలనీ, కొండకింద పల్లి, వడ్డిపల్లి, ఎర్రబ ల్లి, ఎర్రబల్లితాండా, చిన్నఎద్దుల వారిపల్లి గ్రామాలలో 93వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి నిర్వహించడం జరిగింది. ప్రజల నీరాజనాల మధ్య ఎమ్మెల్యే నూతన ఉత్సా హంతో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కొన సాగించారు. ఎమ్మెల్యే సిద్దారెడ్డి గ్రామంలోని ప్రతి గడపకు తిరుగుతూ ప్రభుత్వం ప్రవేశపె ట్టిన సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలకు అడిగి తెలుసు కున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే దృష్టికి వచ్చిన పలు సమస్యలు అక్కడిక్కడే పరిష్కరించి, పరిష్కారం కానటువంటి సమస్య లను అధికారులకు పరి ష్కరించాలని ఆదేశించారు. గ్రామంలో మిగిలి పోయి న రోడ్లు, డ్రైన్‌లు వేయించాలని ప్రజలు ఎమ్మెల్యేను కోరగా సంబంధి ఇంజినీ ర్‌తో మాట్లాడి వాటికి సంబంధించిన ఎస్టిమేట్ సిద్ధం చేయాలని అధికారు లను ఆదేశించారు. పొజిషన్ సర్టిఫికెట్ కావాలని ఎమ్మెల్యేను కోరగా అవస రమైన వారికి పొజిషన్ సర్టిఫికెట్స్ పంపిణీ చేయాలని వీఆర్‌ఓను ఆదేశిం చారు. అనుభవంలో ఉన్న భూమిని పట్టాలు ఇప్పించాలని ఎమ్మెల్యేను కోరగా తహసిల్దార్‌కు అర్జీ పెట్టుకోవాలని అర్జీలు పరిశీలించి అసైన్మెంట్ కమిటీ ద్వా రా పట్టాలు ఇప్పించే కార్యక్రమాలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే సిద్దారెడ్డి మాట్లాడుతూ ప్రజల వద్దకే పాలన తీసు కొచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. తండ్రిని మించిన ఆదరణ, అభివ ృద్ధిని రెండు రెట్లు సాంపాదించుకున్నారన్నారు.



సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే



ఎమ్మెల్యేను గజమాలతో స్వాగతం పలుకుతున్న జక్కల ఆదిశేషు

నిరంతరం ప్రజల కోసం శ్రమిస్తూ ప్రజలకు అసవరమైన సంక్షేమ కార్యక్రమా లను తీసుకువచ్చి ప్రజా నాయ కుడిగా నిలిచారన్నారు. ప్రభుత్వ పథకాలు నేరుగా లబ్దిదారుని ఇంటికి చేర్చే విధంగా చర్యలు తీసుకొని నిజమైన లబ్దిదారుని ఎంపికలో ఎటువంటి రాజీలేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూర్చే కార్యక్రమాలు చేపట్టా న్నారు. ఇలాంటి జనరంజకమైన పాలన కొనసాగిస్తున్న జగన్‌మోహా న్‌రెడ్డికి ప్రజలందరి తరుపున ధన్యవాధాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు ఎంపిడిఓ పూల నరసింహులు, యుఆర్‌డి ఆనందయ్య, తహ సిల్దార్ మధనాయక్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ మల్లికార్జున, వ్యవసాయ అధికారి శ్రీహరి నాయక్, రాష్ట్ర సిఈసి సభ్యులు జక్కల ఆదిశేషు, ఎస్‌యండి ఇస్మా యిల్, మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, సర్పంచ్ పి.లతా, ఎంపిటిసి నాగ రత్నమ్మ, సుకుమార్‌రెడ్డి, కొక్కంటి శ్రీనివాసులు నాయుడు, సర్పంచ్‌లు కృష్ణారెడ్డి, ఎంపిటిసిలు శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ చైర్మెన్ ఈశ్వర్‌రెడ్డి, నీలకంఠారెడ్డి, రమణ, కొండా మల్లికార్జున, మబ్బు అశోక్‌వర్ధన్‌రెడ్డి, చలపతి, చిదానందరెడ్డి, కృష్ణారెడ్డి, హేమశేఖర్‌రెడ్డి, రవి, పణికర్‌రెడ్డి, నరసింహులు, తిమ్మయ్య, ఖాదర్‌వలీ, వెంకటరెడ్డి, రామదాసు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్‌లు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చట్టాన్ని గౌరవించకపోతే న్యాయవ్యవస్థకు ఉరి కొయ్యలు బిగించినట్లే

## - ప్రజా హితం కోసమే న్యాయవాదుల రాజీలేని పోరాటాం

## - పోలీసులు కోర్టు ఉత్తర్వులను బేఖాతరు చేయడం న్యాయవ్యవస్థపై దాడి చేసినట్లే

కదిరి టౌన్, అక్టోబర్ 28, ప్రభాతవార్త : ప్రజాస్వామ్యంలో పాలకులు, పోలీసు అధికారులు చట్టాన్ని గౌరవించకపోతే పరోక్షంగా న్యాయవ్యవస్థకు ఉరి కొయ్యలు బిగించినట్లేనని కదిరి న్యాయవాదుల సంఘం(బార్ ఆసోషి యేషన్) సభ్యులు ధ్వజమెత్తారు. ఇందులో భాగంగా కదిరి బార్‌అసోషి యేషన్ కార్యాలయంలో శుక్రవారం కదిరి, పుట్టపర్తి నియోజకవర్గాల పరిధి లోని ప్రముఖ న్యాయవాదులతో సమావేశాన్ని బార్ అసోషియేషన్ అధ్యక్షుడు లింగాల లోకేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖ న్యాయవాదులు, సభ్యులు మాట్లాడుతూ పాలకులు ఎవరైనా పోలీ సులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు. హిందూపురంలో పోలీసుల వ్యవహారంపై కోర్టు ఇచ్చిన సెర్చ్ వారెంట్ ఉత్తర్వులను బేఖాతరు చేయడాన్ని కదిరి న్యాయవాదులు ముక్తకంఠంతో ఖండిస్తున్నామన్నారు. స్వచ్ఛభారత్ అనేది ప్రజల కోసమే కోర్టు ఇచ్చిన ఉత్తర్వు అని, ప్రజల కోసమే కోర్టులు ఉత్తర్వులు సైతం జారీ చేస్తాయన్న సంగతి పోలీసులకు తెలియక పోవడం ఎంత మేరకు సమంజసమో అందరూ ఒక్కసారి గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇదిలా ఉండగా ఉత్తర్వులను ఎక్కడో పెట్టు కుని కోర్టు ఉత్తర్వులను గౌరవించకుండా ఎగతాలి చేయడం అక్షేపనీయమని వెల్లడి చేశారు. ఇది పరోక్షంగా న్యాయవ్యవస్థపై పోలీసులు చేసిన దాడిగా న్యాయ వాదులందరూ అభివర్ణించారు. హిందూపురం ఘటనతోపాటు కదిరిలో పనిచే స్తున్న యువన్యాయవాది కుమార్‌పై తనకల్లు పోలీసులు కేసు బనాయిం చడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సమాజంలో సామాన్యుడైనా న్యాయం కోసం సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోరును కూడా ఆశ్రయించి ఆశ్రయించే ప్రాథమిక, నైతిక హక్కులను రాజ్యాంగం కల్పించిందన్న సంగతి పోలీసు వ్యవస్థ గుర్తెరిగి మసలుకోవాలని హితవు పలికారు. అంతే కాక ప్రజల పక్షాన న్యాయవాది రెవెన్యూ, పోలీస్ స్టేషన్ కార్యాలయాలకు ఎక్కడై నా వెల్లడం సమస్యకు పరిష్కార మార్గాన్ని అన్వేషిం చేందుకు న్యాయ వాదు లు వెల్లడం సహజ ధర్మం అన్నా రు. ఇందులో ఈ ప్రక్రి యలో పోలీసులు అవలంబిస్తున్న నిరం కుశ వైఖరి చూస్తే న్యాయ వాదు లు అసలు పోలీస్‌స్టేషన్ వైపే రాకూడదన్న అహ ంకార దోరణి ఆ వ్యవస్థలో వ్యక్తం అవుతోందని పలువురు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ముఖ్యంగా పోలీసు వ్యవస్థ శాశ్వ తమైందని



సమావేశంలో మాట్లాడుతున్న బార్ అసోషియేషన్ సభ్యులు

ప్రజా సంక్షేమం, రక్షణ కోసమే ప్రజా స్వామ్య వ్యవస్థలో రూపొందిం చిన అంతర్భాగం అన్న సంగతి అందరూ తెలుసు కోవాలన్నారు. ప్రభుత్వాలు వివిధ పార్టీల నాయకత్వంలో వస్తూ పోతుంటాయన్నారు. అయి తే ఏ పార్టీ అధి కారంలోకి వస్తే ఆ పార్టీ నాయకుల కనుసన్నల్లో విధులు నిర్వహించడం ఏ మాత్రం సముచితం కాదన్నారు. రాగద్వే షాలకు అతీతంగా పక్షపాతం లేకుండా పోలీసులు విధులు నిర్వహిం చాలని అలా కాకుండా నిబంధనలకు, రాజ్యాంగం రూపొందించిన చట్టాలను విస్మరిస్తే ప్రజా స్వామ్యానికి పాతరవేసి నట్లేనన్నారు. హిందూపురం సెర్చ్ వారెంట్ ఘటన తనకల్లు పోలీసుల వైఖరి ని తాము ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ రెండు సంఘటనలకు నిరసనగా కదిరి న్యాయ వాదులందరూ తమ కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలుపు తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం సభ్యులు వెంకటేష్, సురేంద్ర, జొన్న నాగశేషయ్య, క్రిష్ణం, సుబ్బరాజుగుప్తా, కత్తి ప్రభాకర్‌రెడ్డి, పిడుగు రవీంద్ర బాబు, కుటా గుళ్ల నరసింహులు, అంబటి శివప్రసాద్, పూల శ్రీనివాసులు, క్రిష్ణమూర్తి, వరప్రసాద్, దశరథనాయక్‌లు పాల్గొని మాట్లాడి పోలీసుల వైఖరిని ఎండగట్టారు.

# నాటుసారాతో భార్యబిడ్డల భవిష్యత్తు అంధకారం - కదిరి డిఎస్పీ భవ్యకిశోర్

కదిరి, అక్టోబర్ 28, ప్రభాతవార్త : నాటుసారా సేవన, వ్యాపారంతో భార్యబిడ్డల బంగారు భవిష్యత్తు అంధకారంగా మారుతుందని కదిరి డిఎస్పీ భవ్యకిశోర్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేప ట్టిన పరివర్తన 2.0 కార్యక్రమాన్ని శుక్రవారం కదిరి మండలం కట్లతాండా గ్రామంలో సత్యసాయి జిల్లా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో(సెబ్) ఆధ్వర్య ంలో నాటుసారా వల్ల కలిగే నష్టాలు, కష్టాలు చట్టాలపై అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విజయవాడ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో, జాయింట్ కమీషనర్ నాగలక్ష్మి, ముత్యాలచెరువు ఎంపిటిసి నరసింహనాయక్; సర్పంచ్ శుభలేఖవిశ్వనాథ్, సెబ్ సిఐ రామ్మో హన్, అప్‌గ్రేడ్ సిఐ రియాజ్‌అహమ్మద్‌లు హజరయ్యారు. అనంతరం ఏర్పా టు చేసిన సమావేశంలో జాయింట్ కమీషనర్ నాగలక్ష్మి, డిఎస్పీ భవ్యకిశోర్ లు మాట్లాడుతూ నాటుసారా తయారీ, వాటి అమ్మకాలను సాగిస్తే సమాజ ంలో తీవ్ర దుష్పలితాలు వస్తాయన్నారు. ముఖ్యంగా నాటుసారాకు బానిసలై పలువురు యువతీయువకులు తమ నిండు నూరేళ్ళ జీవితాన్ని నాశనం చేసుకుం అంతేకాక తీ వ్ర అనారోగ్యాల బారిన పడి తమ శరీర అవయవాలను నాటుసారాకు ఫణంగా పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలం తా నాటుసారాకు దూరంగా ఉండా లని నాటుసారా కేసులలో ఇరు క్కుని తమ విలువైన జీవితాలను పాడు చేసుకోవద్దన్నారు. గ్రామ స్థులంతా సత్‌ప్రవర్తన కలిగి మిగ తావారికి ఆదర్శంగా నిలవాలని హితవు పలికారు. మరీ ముఖ్య ంగా నాటుసారా వ్యాపారులు ప దేపదే కేసులలో ఇరుక్కోవడం వ ల్ల తమ కుమారులు, కుమార్తెలు మంచి చదువులు చదువుకుని ఉద్యోగ అవకాశాలు వచ్చినప్పుడు వారికి తమ తండ్రులు చేస్తున్న నాటు సారా వ్యా పారంతో ఉద్యోగవకాశాలు చేజారిపోయే ప్రమాదం కూడా ఉందన్న సంగతి అందరూ గుర్తెరిగి మసలు కోవాలని వారు సూచించారు. స్థానిక ప్రజా ప్రతి నిధులు శుభలేఖవిశ్వనాథ్, నరసింహనాయక్‌లు మాట్లా డుతూ గ్రామ ప్రజల ంతా కలసికట్టుగా నాటు సారాకు దూరంగా ఉండి కట్లతాండా గ్రామాన్ని ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దుకుంటామన్నారు. ఇందుకు అందరూ సహయసహకారాలు అందించాలని పిలుపునిచ్చారు.



మాట్లాడుతున్న డిఎస్పీ భవ్యకిశోర్

## ఎంపిడిఓకు అభినందనలు తెలిపిన నాయకులు

తనకల్లు, అక్టోబర్ 28, ప్రభాతవార్త:

ప్రభుత్వ ఉద్యోగిగా 40 సంవ త్సరాలు పూర్తి సందర్భంగా ఎంపిడిఓ పూల నరసింహులును మం డల కన్వీనర్ మధుసూధన్‌రెడ్డి, తన కల్లు మార్కెట్‌యార్డ్ చైర్మెన్ ఈశ్వ ర్‌రెడ్డి, నాయకులు కొక్కంటి శ్రీనివా సులు నాయుడు, నీలారెడ్డి దుస్సా ని, నాగభూషణరెడ్డిబడా, ఆసు పత్రి అభివృద్ది కమిటీ సభ్యులు రామ్ దేశాయ్, చిదానందరెడ్డి, ఫణికర్‌రెడ్డి, కొండా మల్లికార్జునలు ఘనంగా సత్కరించారు. విధి నిర్వహణలో నిక్కచ్చిగా, నిజాయి తీపరునిగా పని చేస్తూ అందరి మన్ననలు పొందిన వ్యక్తి పూల నరసింహు లు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్‌డి ఆనంద య్య, వైసిపి నాయకులు రాజశేఖర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



ఎంపిడిఓకు పూలమాలలతో సత్కరిస్తున్న నాయకులు

## ఎమ్మెల్యేను కలిసిన నూతన ప్రింట్ మీడియా కమిటీ

తనకల్లు, అక్టోబర్ 28, ప్రభాతవార్త:

తనకల్లు ప్రింట్‌మీడియా నూతన కమిటీ సభ్యులు కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డిని తనకల్లు మండలం పూలకుంటపల్లి నందు మర్యాద పూర్వ కంగా కలిశారు. ఎంపికైన కమిటీ సభ్యు లను ఎమ్మెల్యే అభినందించారు. నిరం తరం ప్రజలకు అండగా ఉంటూ ప్రజల పక్షాన నిలబడే మీడియా సేవలు అనంతమైనవన్నారు. ప్రతి ఒక్క మీడియా సభ్యుడు తమ నియమ నిబంధ నలకు కట్టుబడి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నూతన ప్రెస్ కమిటీ సభ్యులు రామకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి భాస్కర్, కార్యదర్శి శివశంకర్, కోశాధికారి మల్లికార్జున, సభ్యులు శంకర్, రెడ్డి భాషా, లక్ష్మీపతి, మౌలాలి, శ్రీనివాసులు, నక్కల శివశంకర్‌లు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను కలిసిన ప్రింట్‌మీడియా కమిటీ సభ్యులు

## 31 గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

నంబులపూలకుంట, అక్టోబర్ 28, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్ర మానికి మండల పరిధిలోని మేకలచెరువు గ్రామ సచివాలయ పరిధిలో ఈ నెల 31న ఉదయం 7 గంటలకు కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి ఆధ్వ ర్యంలో నిర్వహించడం జరుగుతుంది. కావున మండల స్థాయి అధికా రులు తమ శాఖల యొక్క నివేదికలు 2019-20 నుండి 2021-22 వరకు 3 సంవత్సరాల ప్రగతి నివేదికలతో పాటు హాజారు కావలెను. గ్రామసచి వాలయ సిబ్బంది అన్ని రకాల యొక్క లబ్ధిదారుల జాభితాతో హాజరు కావ లెనని, సచివాలయ సిబ్బంది తప్పకుండా యునిఫారం ధరించి హాజరు కావలెను అని మండల ప్రజా పరిషత్ అభివృద్ది అధికారి ఒక ప్రకటన విడుదల చేయడం జరిగింది.

## బిసీ హాస్టల్ ఆకస్మిక తనిఖీ

నల్లచెరువు,

అక్టోబర్ 28, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని బీసి బాలుర వసతి గృహం నందు భోజన వసతులు, విధ్యార్థుల భోజనంను శుక్రవారం వెల్ఫేర్ అసిస్టెంట్ విజయ్ పరిశీ లించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపె ట్టిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజన వస తులు వడ్డించాలని వెల్ఫేర్ అసిస్టెంట్ విజయ్ కుమార్, హాస్టల్ వార్డెన్ లక్ష్మినారాయణ, సిబ్బందికి సూచించారు. రాష్ట్ర ప్రభుత ్వం ఇటీవల వసతి గృహాలు భోజనం నాణ్యత పరిశీలనకు సచివాలయ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ సిబ్బందికి అప్పజెప్పిన విషయం తెలిసిందే. ఈ విషయంపై బిసి బాలుర వసతి గృహం విధ్యార్థుల భోజనంను వార్డెన్ ఆధ్వర్యంలో పరిశీలించారు. హాస్టల్ వార్డెన్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వారం రోజులూ మెనూ ప్రకారం విధ్యార్థులకు తక్కువ రాకుండా నాణ్యమైన భోజనాలు, రుచికరమైన పొంగల్,గ్రుడ్డు, చిక్కి వివిధమైన రకాల వంటకాలతో వడ్డించి పిల్లలకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా జాగ్రత్త పడాలన్నారు. స్నానపు గదులు శుభ్రంగా ఉంచాలని, పిల్లలు ఆరోగ ్యం విషయంలో శ్రద్ద క్రమశిక్షణ పాటించి విద్యా ర్థులకు చదువుల పట్ల ఆసక్తి, ఎదుగుదల చూస్తున్నారని, ఇటువంటి సౌకర్యా లు ఏ ప్రభుత్వంలో మాకు కనిపించలేదని విద్యార్థులు తెలియజేశారు.



విధ్యార్థులతో కలిసి భోజనాన్ని తింటున్న వెల్ఫేర్ అసిస్టెంట్ విజయ్‌కుమార్

## ప్రజలకు మరింత చేరువయ్యేందుకే సేవాకార్యక్రమాలు - డిఎస్పీ

ఒబుళదేవరచెరువు, అక్టోబర్ 28, ప్రభాతవార్త : సమాజంలో ప్రజలకు మరింత చేరువయ్యేందుకు, వారితో మమేకమయ్యేందుకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు పుట్టపర్తి ఇన్‌చార్జ్ డిఎస్పీ భవ్యకిశోర్, నల్లమాడ సిఐ నిరంజన్‌రెడ్డిలు పేర్కొన్నారు. ఈ సందర్భంలో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సత్యసాయి జిల్లా ఎస్పీ రాహుల్‌దేవ సింగ్ ఆదేశాల మేరకు పోలీసుల అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా శుక్రవారం ఎస్సై గోపి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ భవ్యకిశోర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో చాలామంది నిరుపేదలు తమకున్న జబ్బులను నయం చేసుకోవడానికి, వైద్యపరీక్షలు చేసుకోవడానికి కూడా ఇబ్బందులు పడుతు న్నారన్నారు. వీరి సమస్యలను గుర్తించి వారికి తమ వంతు చేయూతగా ఈ వైద్యశిబిరాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిఎస్పీ పిలుపునిచ్చారు. ఈ వైద్యశిబిరంలో ప్రముఖ కార్డియాలజిస్టు డాక్టర్ నరసింహారెడ్డి, గైనకాలజిస్టు డాక్టర్ విజయభారతి, కంటి వైద్య నిపుణులు డాక్టర్ శ్రీనివాసులు పాల్గొని 200కు పైగా రోగులకు వైద్యసేవలను అందించారు. అంతకు ముందు పోలీసు అమరవీరులు చేసిన త్యాగాలను స్మరిస్తూ ఘన నివాళులు అరి ్పంచారు. ఈ కార్యక్రమంలో నల్లమాడ ఎస్సై వలిబాష, పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమకట్టడాలకు తాఖీదులు

రాయలచెరువు(యాడికి),అక్టోబర్ 28 ప్రభాతవార్త: మండల పరిధిలోని రాయలచెరువు బస్టాండు ప్రాంతంలో నిర్మించిన అక్రమ కట్టడాలకు పం చాయతీ అధికారులు శుక్రవారం తాఖీదులు అందజేశారు. రాయలచెరువు గ్రామ పంచాయతీ ప్రజలు ఈ నెల 26న పంచాయతీ స్థలాల్లో విచ్చల విడిగా సాగుతున్న అక్రమ కట్టడాలపై ఫిర్యాదు చేయడంతో అలాంటి వారికి తాఖీదు లిచ్చి వారి వద్ద సక్రమమైన ఆధారాలుంటే అందజే యాలని సూచించినట్లు పంచాయతీ అధికారి అరుణ్ తెలిపారు. కొందరు ఎలాంటి అనుమ తులు లేకుండా బహుళ అంతస్తులు నిర్మిస్తున్నారని, ఈ నిర్మాణాల పక్కనే ఉన్న గ్రామ కంఠాలను ఆక్రమించుకుంటున్నారని కొందరు గ్రామస్థులు ఫిర్యాదు చేయడంతో వారంలోగా ఆరోపణలకు గురైన వారు తగిన ఆధాం ాలను సమర్పించాలని తాఖీదుల్లో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. వారంలోగా తగిన ఆధారాలు సమర్పించని ఎడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.



అక్రమ కట్టడాలపై నోటీసు లిస్తున్న అధికారులు

## అర్హులందరికి నవరత్నాలు - ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిరూరల్,

అక్టోబర్ 28 ప్రభాతవార్త

అర్హులందరికి నవరత్నాలు అంది ంచే బాధ్యత వైకాపా ప్రభు త్వా నిదేనని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని అక్కన్న పల్లి, గన్నెవారిపల్లి కాలనీ, రాఘవే ంద్ర కాలనీ, గుడిసెల కాలనీలో శుక్ర వారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భ ంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం నవర త్నాల ద్వారా అర్హులైన వారం దరికి ఇళ్లు, ఫించన్లు, రేషన్‌కార్డు తదితర సంక్షేమపథకాలను అందిస్తో ందన్నారు. వాలంటీర్లు ఆయా గృహాల వద్దకు వచ్చి గృహాల్లో అర్హత వున్న వారిని గుర్తించి వారికి పథకాలను అందిస్తారన్నారు. అదేవిధంగా ప్రభుత్వం నుండి ప్రజలకు అందుతున్న పథకాలు, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని వివరించడంతో పాటు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఏ సమస్య వున్నా అధికారులకు తెలియచేసినా, తమకు తెలియ చేసినా వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపడతామని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో యువనాయకులు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి, జెడ్‌పిటిసి రమణమ్మ, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి

## శ్రీమహావిష్ణువు మందిరం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

తాడిపత్రిరూరల్,

అక్టోబర్ 28 ప్రభాతవార్త

మండలంలోని ఆలూరు గ్రామ సమీపంలో నూతనంగా నిర్మించిన శ్రీమహా విష్ణువు మందిరం ప్రారంభో త్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేతి రెడ్డి పెద్దారెడ్డి ముఖ్యఅతిథిగా హాజ రయ్యారు. ముందుగా మందిరం నిర్వాహకులు ఎమ్మెల్యే కు సాదరం గా స్వాగతం పలికారు. అనంతరం ఆయన మందిరంలో నిర్వహిం చిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేదపండితులు ఎమ్మెల్యే ను ఆశీర్వ దించి స్వామివారి తీర్థప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి రమణమ్మ, ఆలూరు రామచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

## 20 కుటుంబాలు వైసిపిలోకి చేరిక

తాడిపత్రిఅర్బన్,

అక్టోబర్ 28 ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని గన్నెవారి పల్లికాలనీకి చెందిన జయరా ముడు, పెద్దిరాజు, మణికంఠ, ఆంజనేయు లు, మహానంది, వన్నప్పలతో మరో 14 కుటుంబాల వారు టిడిపి పార్టీని వీడి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెదా ్దరెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు. ఎమ్మె ల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి వారికి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాటా ్డుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులమై వైసిపిలో చేరినట్లు వారు తెలిపారు.



వైసిపిలో చేరిన వారితో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

## అథ్లెటిక్ పోటీల్లో నెల్లూరు నారాయణ విద్యార్థుల ప్రతిభ

తాడిపత్రిఅర్బన్, అక్టోబర్ 28 ప్రభాతవార్త

ఎస్‌జిఎఫ్ మండల స్థాయిలో జరిగిన అథ్లెటిక్ పోటీల్లో పట్టణానికి చెందిన నెల్లూ రు నారాయణ స్కూల్ విద్యార్థులు 12 స్థానాలను కైవశం చేసుకుని ప్రతిభ చూపా రు. ఈ సందర్భంగా విద్యార్థులను ఎజి ఎం రామకృష్ణ, ప్రిన్సిపాల్ అమర్‌నా థ్, వ్యాయామ ఉపాధ్యాయుడు శివ, ఉపా ధ్యాయులు విద్యార్థులను అభినందించి తరువాత జరగబోయే నియోజకవర్గం స్థాయిలో ఇదే విధంగా ప్రతిభ కనబరచాలని వారు ఆకాంక్షించారు.



ప్రతిభ చూపిన విద్యార్థులు

## ఆర్‌బికె భవనాలను పరిశీలించిన ఎంపిడిఒ

పుట్లూరు, అక్టోబర్ 28 ప్రభాతవార్త

మండలంలోని తక్కళ్లపల్లి, కోమటి కుంట్ల గ్రామాల్లో ఆర్‌బికె, వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్ భవనాలను శుక్రవారం ఎంపిడిఒ యోగానందరెడ్డి పరిశీలిం చారు. ఈ సందర్భంగా పనులు త్వరగా పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ చెన్నకేశవులు పాల్గొన్నారు.



ఆర్‌బికె భవనాన్ని పరిశీలిస్తున్న ఎంపిడిఒ

## గొడవలకు వెళ్లకుండా ప్రశాంతంగా జీవించండి

పుట్లూరు, అక్టోబర్ 28 ప్రభాతవార్త

గొడవల జోలికి వెళ్లకుండా ప్రశాం తంగా జీవించాలని ఎస్ఐ గురుప్ర సాద్‌రెడ్డి సూచించారు. మండలం లోని వెల్లుట్ల, మడుగుపల్లి, జంగం రెడ్డిపేట గ్రామాల్లో సిబ్బందితో కలిసి గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గొడవల జోలికి వెళ్లకుండా ప్రజలు ప్రశాం తంగా జీవించాలన్నారు. ఏమైనా సమస్యలు వుంటే తమ దృష్టికి తీసుక రావాలని ఆయన గ్రామస్తులకు తెలియచేశారు.



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

## సిపిఎం అనుబంధ రైతు సంఘంలో చేరిక

పుట్లూరు,

అక్టోబర్ 28 ప్రభాతవార్త

మండలంలోని కందికాపుల గ్రామానికి చెందిన సిపిఐ రైతు సంఘం నాయకులు సత్తార్ రామకృష్ణ, సత్తార్ రామచంద్రుడు కుటుంబాలు ఆ పార్టీని వీడి సిపిఎం అనుబంధ రైతు సంఘంలో శుక్రవారం చేరారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని రైతు సంఘం కార్యాలయంలో వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సూరి, సిపిఎం మండల కార్యదర్శి రామాంజినేయులు, రైతుసంఘం మండల కార్యదర్శి వెంకటచౌదరి, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ క్షులు తలారి బాలగుర్రయ్య, నాయకులు పెద్దయ్య, వెంకటనారాయణ, పూలరంగడు, మునేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారికి కండువా వేస్తున్న దృశ్యం

## విశేష అలంకరణలో శ్రీబుగ్గరామలింగేశ్వరుడు

తాడిపత్రిఅర్బన్, అక్టోబర్ 28 ప్రభాతవార్త

పట్టణంలోని పురాతన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి విశేష అలంకరణలో శుక్రవారం భక్తులకు దర్శనమి చ్చారు. కార్తీకమాసం పురస్కరించుకుని ఉద యం స్వామివారికి అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్‌శర్మలు అభిషేకాలు నిర్వహించి స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక ంగా అలంకరించారు. శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారికి అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు కుంకుమా ర్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధ ంగా శ్రీసీతారా మలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహా లకు చంద్రశేఖ ర్‌శర్మ, నందుస్వామిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు.



శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామిని ప్రత్యేకంగా అలంకరించిన దృశ్యం

## భవనాల నిర్మాణంలో అలసత్వం ఉండరాదు

## - శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

అమడగూరు,

అక్టోబర్ 28 ప్రభాతవార్త

భవనాల నిర్మాణంలో అలస త్వం వుండరాదని శ్రీసత్య సాయి జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ అధికారులను హెచ్చరిం చారు. శుక్రవారం మండలంలోని జిల్లా ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణం పనులను కలెక్టర్ పరిశీలించారు. అదేవిధ ంగా మండలంలోని జౌకులకొత్త పల్లి, పూలకుంటపల్లి, చినగానిపల్లి, కస్సముద్రం గ్రామ పంచాయతీల్లో నూతన సచివా లయం, ఆరోగ్య కేంద్రాలు, రైతు భరోసా కేంద్రాల నిర్మాణాల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ నవంబర్ నెలాఖరుకు నిర్మాణం పనులు పూర్తి చేయాలని అధికారులు, కాంట్రాక్టర్లకు సూచించారు. ప్రభుత్వం అత్యంత ప్రతి ష్టాత్మకంగా గ్రామ సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్ఆర్ ఆరోగ్య కేంద్రాలు, బల్క్‌మిల్క్ కూలింగ్ యూనిట్లు తదితర భవనాల నిర్మాణాలను చేపడుతోందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాలను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఇప్పటి నుండి 9 వారాల్లోగా అన్ని రకాల భవన నిర్మాణాలు పూర్తి కావాలని ఆదేశించారు. భవనాల నిర్మాణంలో ఎలాంటి అలసత్వం వుండరాదన్నారు. ఇప్పటి వరకు భవనాల నిర్మాణంలో పురోగతి తక్కువగా వుందని, పూర్తయ్యే దశలో వున్న నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని చెబుతున్నా పూర్తి చేయడం లేదన్నారు. ఇది ఎంతమాత్రం తగదన్నారు. అధికారులు క్షేత్రస్థా యికి వెళ్లి తనిఖీలు చేయడం లేదని, సంబంధిత అధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయికి వెళ్లి భవన నిర్మాణాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలన్నారు. ఇసుక, సిమెంట్ లేదనో ఇతర కారణాలతో భవనాల నిర్మాణం నిదానంగా జరగడానికి వీలులేదని, నిర్మా ణాల్లో వేగం పెంచాలన్నారు. గత నెలలో ఈ నెలలో కేటాయించిన లక్ష్యాలను ఇంకా పూర్తి చేయలేదని, వెంటనే లక్ష్యాలను చేరుకునేలా అధికారులు పనిచేసి నిర్మాణాలు పూర్తి చేసేలా చూడాలన్నారు. నిధులకు ఎలాంటి కొరతలేదన్నారు. ఆయా కాంట్రాక్టర్లు భవనాలకు సంబం ధించి బిల్లులను ప్రతి నెలా 20వతేదీలోపు అప్‌లోడ్ చేయాలని, 26వతేదీ లోపల మీ వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాకు మంచి పేరు తీసుకవచ్చేలా భవనాల నిర్మాణంలో పురోగతి చూపించి నిర్దేశిత సమయంలోగా అన్ని భవన నిర్మాణాలు పూర్తయ్యేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిఆర్ ఎస్ఇ గోపాల్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ రషీద్, తహశీల్దార్ రెడ్డిశేఖర్, ఎంపిడిఒ నసీమా, ఎఐపిఆర్ గుప్తా, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ అనిల్‌కుమార్, ఆర్ఐ ఈశ్వరయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



భవన నిర్మాణాలను పరిశీలిస్తున్న కలెక్టర్ బసంత్‌కుమార్

## మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన ఎంఇఒ

అమడగూరు,

అక్టోబర్ 28 ప్రభాతవార్త

మండలంలోని గుండువారిపల్లి లోని ఎంపిపిఎస్ పాఠశాలలో విద్యా ర్థులకు అందచేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ఎంఇఒ జాన్‌రెడ్డప్ప శుక్రవారం తనిఖీ చేశారు. అదేవిధ ంగా పాఠశాలలో జరుగుతున్న నాడు - నేడు పనులను తనిఖీ చేశారు. పనుల నాణ్యతను పరిశీలించి పను లు చక్కగా నాణ్యతగా చేయాల న్నా రు. బిల్లులు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని ప్రధానో పాధ్యాయులకు ఎంఇఒ తెలియచేశారు.



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎంఇఒ

## నా ఎదురుగా కూర్చుంటావా అంటూ దళితునిపై దాడి..!

యాడికి, అక్టోబర్ 28 ప్రభాతవార్త: ఓ హోటల్లో తన ఎదురుగా కూర్చున్నందుకు ఓ వ్యక్తి దళితునిపై దాడి చేసిన సంఘటన శుక్రవారం మం డల పరిధిలోని రాయలచెరువులో చోటు చేసుకుంది. బాధితుడు, పోలీసులు తెలిపిన మేరకు వివరాలు.. స్థానిక యాడికి రైల్వే గేటు వద్ద ఉన్న ఓ హోటల్ వద్ద పచ్చారుమేకలపల్లికి చెందిన ఆదినారాయణ అనే ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి మరో వ్యక్తితో కలిసి కూర్చొని టీ తాగుతున్నాడు. ఇంతలో అక్కడికి వచ్చిన పరిమి వెంకటరాముడు అనే వ్యక్తి ఎదురుగా వచ్చి కూర్చున్నాడు. తాను వచ్చినా ఆదినారాయణ లేవకపోవడంతో నా ఎదురుగానే కూర్చుంటావా అంటూ దుర్భాషలాడాడు. తననకు కులం పేరుతో దూషించడమేగాక దాడికి పాల్పడ్డాడని బాధితులు పోలీసులతో వాపోయాడు. బాధితుడు ఆదినారాయణ ఫిర్యాదు మేరకు పరిమి వెంకటరాముడిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

## విద్యా సలహాదారునికి అభినందనలు

బుక్కరాయసముద్రం అక్టోబర్ 28 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు(విద్య)గా క్యాబినెట్ హోదాలో నియమితులై బాధ్యతలు చేపట్టిన తరువాత జర్మని పర్యటన ముగించుకొని తిరిగి మొదటిసారిగా అనంతపురం జిల్లాకు విచ్చేన ఆలూరి సాంబశివారెడ్డి ని శుక్రవారం బుక్కరాయసముద్రం గ్రామపంచాయితీ పరిదిలోని సుందర్‌నగర్‌కు చెందిన వైసిపి రాష్ట్ర మహిళ విభాగ కార్యదర్శి మనేరి కొండమ్మ,పరమేష్ అనంతపురంలోని ఆలూరి సాంబశివారెడ్డి నివాసంలో కలసి వారికి శాలవా ,బోకెలతో సత్కరించారు.రాబోయే రోజుల్లో కూడ మరిన్ని ఉన్నతమైన పదవులు చేపట్టాలని నియోజకవర్గంల మరింత అభివృద్ధి జరుగుతుందని మనస్పూర్తిగా కోరుకుంటున్నామని కొండమ్మ పరమేష్ తెలిపారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి - తెలుగు దేశం పార్టీ నాయకులు

గార్లదిన్నె, అక్టోబర్ 28 ప్రభాతవార్త

వింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరసనాయుడు ఆదేశాల మేరకు మాజీ మండల అధ్యక్షులు మంటిమడుగు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలోరాబోయే పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్ ఎన్‌రోల్‌మెంట్ నమోదు కార్యక్రమం నిర్వహించారు. శింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండలంలో శుక్రవారం నిర్వహిచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గాండ్ల సాధికార కన్వీనర్ విశాలాక్షి, అనంతపూర్ పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షులు ఆవు లక్కృష్ణయ్య, బిసి సెల్ అధికార ప్రతినిధి గోసుల సుబ్బయ్య, మాజీ జడ్పిటిసిలు గుర్రం ఆదినా రాయణ, లింగమయ్య, మండల కన్వీనర్ పాండు మాజీ మండల కన్వీనర్ వెంకటేష్, తెలుగు యువత అధ్యక్షులు శ్రీనాథ్‌నాయుడు, క్లస్టర్ ఇన్‌చార్జ్ అంజి, ఐటిడిపి మండల అధ్యక్షులు మదమంచి శ్రీధర్‌నాయుడు, తెలుగు రైతుమండలాధ్యక్షుడు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి గుర్రంశ్రీనివాసులు, చిదంబరప్ప, మాజీ చెరువు ప్రెసిడెంట్ రాంభూపాల్‌రెడ్డి, క్లస్టర్ సబ్ డైరీ వెంకటేష్, ఎస్సీ సెల్ సెక్రెటరీ కృష్ణ, తెలుగు దేశం పార్టీ నాయకులు సుధాకర్‌రెడ్డి, డాక్టర్ నరసింహారెడ్డి, రామచంద్ర, సంగప్ప, ఇల్లూరు సుంకన్న, గుత్తా లక్ష్మినారాయణ, సదా, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులు సాగు చేసిన పంటవివరాలు సరిచూసుకోండి

## - మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్

గార్లదిన్నె, అక్టోబర్ 28 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల పరిధిలోని 14 ఆర్‌బికెలో ఖరీఫ్ 2022 సంబంధించి 38727 ఎకరాల్లో 11031 రైతులు వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ జాయి ంట్ అజమాయిష్ ద్వారా పంట నమోదు చేసుకోవడం జరిగింది. శుక్రవారం నుంచి 31 వరకు ఈ క్రాప్ బుకింగ్ నమోదు పంట నమోదు చేసుకుని ఇకెవైసి చేయించుకున్న రైతుల జాబితాను సామాజిక తనిఖీ కొరకు ఉంచడం జరిగింది. కావున రైతులందరూ వారు సాగు చేసిన పంటవివరాలను సరిచూసుకోగలరని అభ్యంతరాలు ఉంటే తెలపాలన్నారు.

# టి20 ప్రపంచకప్‌కు వరుణుడి శాపం



GROUP 1

| POS | TEAM | NET RR | POINTS |
| --- | --- | --- | --- |
| 1 | NEW ZEALAND | +4.450 | 3 |
| 2 | ENGLAND | +0.239 | 3 |
| 3 | IRELAND | -1.169 | 3 |
| 4 | AUSTRALIA | -1.555 | 3 |
| 5 | SRI LANKA | +0.450 | 2 |
| 6 | AFGHANISTAN | -0.620 | 2 |

## ఒకేరోజు రెండు మ్యాచ్‌ల రద్దు

**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్ 2022లో వర్షం ఆధిపత్యం కొనసాగుతోంది. వరుణుడి ఆటంకంతో దిగ్విజయంగా నాలుగోమ్యాచ్ కూడా మిగిలిపోయింది ఒక్కరోజే రెండు మ్యాచ్‌లు రద్దుచేయించాడు. ఆస్ట్రేలియా ఇంగ్లండ్ జట్ల మ్యాచ్ ఒకటి అయితే ఆఫ్ఘనిస్తాన్ ఐర్లాండ్ జట్లమధ్య జరగాల్సిన మ్యాచ్‌లు వర్షం కారణంగా ఒక్క బంతి పడకుండానే రద్దయ్యాయి. మెల్‌బోర్న్ వేదికగానే జరగాల్సిన ఈరెండు మ్యాచ్‌లు వర్షానికి తోడు నిర్వాహకులు అలసత్వం కారణంగా జరగలేకపోయాయని క్రికెట్ విశ్లేషకులు విమర్శిస్తున్నారు. ఈప్రపంచకప్‌ను వర్షం శాసిస్తోందని, ఇలా వర్షం కారణంగా ఇన్ని మ్యాచ్‌లు రద్దవడం ఇదే తొలిసారని అభిమానులు కామెంట్‌చేస్తున్నారు. ఒక్కగ్రూప్‌వన్‌లోనే మూడు మ్యాచ్‌లు వర్షం కారణంగా రద్దవడంతో గందరగోళం నెలకొంది.

ముఖ్యంగా భారీ అంచనాలతో బరిలోకి దిగిన ఇంగ్లండ్, ఆస్ట్రేలియా జట్లు సెమీస్ అంచుకు చేరుకోలేని పరిస్థితి ఉంది. అంతేకాకుండా ఐర్లాండ్ వంటి చిన్నదేశాలకు మార్గం సులువయింది. మూడుమ ఆ్యచ్‌లు రద్దవడంతో గ్రూప్‌వన్‌లో మూడు జట్లు ఏడేసి పాయింట్లతో సూపర్12ను ముగించే అవకాశం ఉంది. దాంతో సెమీస్ చేరేజట్లు మెరుగైన రన్‌రేట్‌సాధించడం కీలకమైంది. ప్రస్తుతం గ్రూప్‌వన్‌లో కివీస్ మూడు పాయింట్లతో టాప్‌లో ఉంటే ఇంగ్లండ్, ఐర్లాండ్, ఆస్ట్రేలియా తర్వాత స్థానాల్లో ఉన్నాయి. ఈ నాలుగు జట్లు ఒక్కో విజయం సాధించడంతోపాటు రద్దయిన మ్యాచ్‌లుకారణంగామరోపాయింట్ సాధించాయి. రెండుపాయింట్లతో శ్రీలంక ఐదోస్థానంలో ఉండగా ఆఫ్ఘన్ రెండుమ్యాచ్‌లు రద్దవడంతో చివరిస్థానంలో ఉంది. వర్షం కారణంగా మూడు మ్యాచ్‌లు రద్దవడం కారణంగా సెమీస్ ఛాన్స్‌లు న్యూజిలాండ్ ఆసీస్‌లకే ఎక్కువ ఉన్నాయి. కివీస్‌కు 61శాతం, ఆసీస్‌కు 37శాతం శ్రీలంకకు 34శాతం ఉంది. కివీస్ తమ తదుపరి మ్యాచ్‌ల్లో శ్రీలంక, ఇంగ్లండ్, ఐర్లాండ్‌లతో ఆడుతుంది. ఈమూడుజట్లలో ఇంగ్లండ్‌తో కివీస్‌కు గట్టిపోటీ ఉంది. ఈ మూడు మ్యాచ్‌ల్లో మెరుగైన రన్‌రేట్‌తో రెండు గెలిచినా కివీస్‌కు ఛాన్స్ ఉంటుంది. ఒకటికంటే ఎక్కువ ఓడినా రద్దయినా ఇంటిదారిపడుతుంది. ఇంగ్లండ్ న్యూజిలాండ్, శ్రీలంకతో ఆడుతుండగా ఈరెండు మ్యాచ్‌లను భారీ తేడాతో గెలవాల్సి ఉంది. వర్షంకారణంగా కివీస్‌తో మ్యాచ్‌రద్దవడంతో ఆసీస్ అన్యాహ్యాంగారేసులోకి వచ్చింది. కీలక ఇంగ్లండ్‌తో ఆడాల్సిన మ్యాచ్ వర్షంతో రద్దయింది. ఇకపై మ్యాచ్‌లు ఐర్లాండ్, ఆఫ్ఘన్‌లతో తలపడుతుంది. ఈరెండు మ్యాచ్‌ల్లో భారీ విజయాలుసాధిస్తే ఆసీస్‌కు తిరుగుండదు. గ్రూప్‌వన్‌లో సేఫ్‌గా ఉన్న జట్టు కివీస్ అయితే ఇంగ్లండ్, ఆస్ట్రేలియాకు ఛాన్స్ ఉంది. ఎలంక అనూహ్య విజయాలుసాధిస్తే రేసులోకి వస్తుంది.





## ఇలాగే ఉంటే సెమీస్‌కు కూడా చేరలేం

### పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ నిర్వేదం

**పెర్త్:** టి20 ప్రపంచకసప్ 2022 రసవత్తరంగా సాగుతోంది. మద్యమద్యలో వర్షం అడ్డుపడుతున్నప్పటికీ ఆజోష్ మాత్రం తగ్గట్లేదు. ప్రత్యేకించి చిన్నజట్లు తడాఖా చూపుతున్నాయి. గతంలో ఐర్లాండ్ జట్టు ఇంగ్లండ్‌ను ఓడించగా ఇప్పుడిక జింబాబ్వే వంతువచ్చింది. టైటిల్ హాట్‌ఫేవరేట్‌లలో ఒకటిగా గుర్తింపు పొందిన పాకిస్థాన్‌ను మట్టికరిపించింది. ఈ రెండు విజయాలు టి20 ప్రపంచకప్ 2022 దశదిశను మార్చేసాయి. వర్షం కూడా దీనికి తోడు కావడంతో పాయింట్ల పట్టిక తలకిందులైంది. పాకిస్థాన్‌కు జింబాబ్వే ఇచ్చిన షాక్ మామూలుస్థాయిలో లేదు. తేరుకోలేకపోతోంది బాబర్ ఆజమ్‌సేన.వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఓడిన ప్రభావం జట్టుపై తీవ్రంగాపడింది. భారత్ చేతిలో పరాజయాన్ని చవిచూడటం ఒక ఎత్తయితే జింబాబ్వేను గెలవలేకపోవడం మరోఎత్తుగా ఉంది. ఓటమిని జీర్ణించుకోలేకపోతోంది. జట్టు మొత్తాన్ని నిరుత్సాహానికి గురిచేసింది ఈ పరాజయం. ఓటమి మిగిల్చిన నిరాశ ఆవరించింది ఆజట్టుకు డ్రెస్సింగ్‌రూమ్‌లో. ఈస్థితిలో పాక్ తన తదుపరిమ్యాచ్‌ను 30వ తేదీ ఆడుతోంది. మధ్యాహ్నం 12.30 గంటలకు ఆరంభం అవుతుంది. పెర్త్‌స్టేడియంలో నెదర్లాండ్స్‌ను ఢీకొడుతోంది. టి20 ప్రపంచకప్‌లో తనజట్టు ప్రస్థానంపై బాబర్ మాట్లాడుతూ సెమీ ఫైనల్స్‌కు వెళ్లలేమని అది కష్టం అని తేల్చిచెప్పేసాడు. నిజాయితీగా ఒప్పుకుంటున్నట్లు తెలిపాడు. సెమీస్ చేరే అవకాశాలు లేవన్నాడు. టోర్నమెంట్‌లో ముందడుగు వేయడానికి తీవ్రంగా శ్రమించాల్సి ఉందని దానికోసం కష్టపడుతున్నామని వరుస ఓటములు తమను నిరాశకు గురిచేశాయనే విషయం అంగీకరిస్తున్నట్లు బాబర్ చెప్పాడు.

## చీటింగ్ చేసినా గెలవలేకపోయిన పాక్





**మెల్‌బోర్న్:** భారత్‌తోజరిగిన ఉత్కంఠపోరులో చివరి బంతికి ఓడిన పాకిస్థాన్ జింబాబ్వేపైనా చివరి బంతికి ఓటమి పాలయింది. తొలిమ్యాచ్‌లో టార్గెట్‌ను కాపాడుకోలేకపోయిన పాక్ రెండోమ్యాచ్‌లో లక్ష్యాన్ని ఛేదించడంలో తడబడింది. జింబాబ్వేపై ఆరుబంతుల్లో పాక్ విజయానికి 11 పరుగులు అవసరం కాగా తొలి బంతికి మూడు రెండో బంతికి నాలుగు మూడో బంతికి ఒకపరుగు వచ్చాయి. మూడు బంతుల్లో 3 పరుగులుచేస్తే పాక్‌దే విజయం. నాలుగో బంతి డాట్‌బాల్‌కావడంతో ఐదో బంతికి మిడాఫ్ మీదుగా భారీ షాట్ ఆడేందుకుయత్నించి నవాజ్ క్యాచౌట్ అయ్యాడు. ఒత్తిడికి లోనయిన పాక్ చివరి బంతి విజయానికి మూడు పరుగులు అవసరం అయ్యాయి. ఎలాగైనా రెండుపరుగులుతీసి మ్యాచ్‌ను టైగా ముగించాలని పాక్ బ్యాటర్లు భావించారు. షాహీద్ అఫ్రదీకి బౌలర్ బంతిని వేయడానికిముందే నాన్‌స్ట్రైకర్ ఎండ్‌లో ఉన్న మహ్మద్ వసీం జూనియర్ క్రీజ్‌వదిలి రెండుగజాల దూరం ముందుకువెళ్లాడు. షాహీన్ షాట్ ఆడగానే వసీం వేగంగాపరుగుపూర్తిచేసి మరో రన్‌కోసం వెనుదిరిగాడు. ఫీల్డర్ బంతిని స్ట్రైకర్ ఎండ్‌కు విసరడంతో షాహీన్ రనౌట్ అయ్యాడు. ఒక్కపరుగు తేడాతో మ్యాచ్ జింబాబ్వే సొంతం అయింది. గతంలో ఇంగ్లీష్ బ్యాటర్‌ను భారత క్రికెటర్ దీప్తిశర్మ మన్కడింగ్‌ద్వారా రనౌట్‌చేస్తే పాక్‌మాజీలు అభిమానులు ఆమెను తప్పుపట్టారు. ఇపుడు మాత్రం విజయం కోసం పాక్‌బ్యాటర్‌క్రీజ్‌వదిలి ముందుకు వెళ్లినా ఎవరూ నోరుమెదపడంలేదు. అదే మన అశ్విన్‌చేసి ఉంటే ఎన్ని విమర్శలు చేసేవారో చెప్పలేమని భారతఫాన్స్ ధ్వజమెత్తుతున్నారు.





## పాక్ బ్యాడ్ కెప్టెన్ బాబర్

### షోయబ్ అక్తర్ ధ్వజం

**మెల్‌బోర్న్:** జింబాబ్వేచేతిలో ఒకే ఒక్క పరుగుతేడాతో ఓటమి చవిచూసిన పాక్‌జట్టుపై ఆదేశ అభిమానులు మాజీ క్రికెటర్లు ధ్వజమెత్తుతున్నారు. కెప్టెన్ బాబర్‌ఆజమ్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తాయి. బాబర్ తీరు వల్లేతమ జట్టు ఓడిందని ఆరోపిస్తున్నారు. జింబాబ్వే చేతిలో ఓటమి తనను తీవ్రంగా బాధించిందన్నాడు. పాకిస్థాన్ సెమీస్ చేరే అవకాశాలు మూసుకుపోయాయయని అక్తర్ అభిప్రాయపడ్డాడు. జట్టులో యావరేజ్ ఆటగాళ్లు ఉన్నందువల్లే ఇలాంటి ఫలితం వచ్చిందన్నాడు. అలాంటి వాళ్లను పక్కనపెట్టాలని తాను రెండునెలలముందే సూచించినప్పటికీ మేనేజ్‌మెంట్ వినిపించుకోలేదన్నాడు. పాకిస్థాన్‌కు ఓ బ్యాడ్‌కెప్టెన్ ఉన్నాడు. ఆతడి సారథ్యంలో నిలకడగా విజయాలు సాధించలేమని అక్తర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డాడు. ఫకర్‌జమాన్‌లాంటి ఆటగాడిని ఓపెనర్‌గా రానీయకుండా బాబర్ పక్కనపెట్టాడని అక్తర్ ఆరోపించాడు. నవాజ్‌చివరిబౌలింగ్ వేసిన మూడు మ్యాచ్‌ల్లోను పాక్ ఓడిందని అక్తర్ గుర్తుచేసాడు.

## రెండుదేశాల జట్లలో ఆడిన రిప్పన్ రికార్డ్

**మెల్‌బోర్న్:** న్యూజిలాండ్‌క్రికెటర్ మైకేల్ రిప్పన్ అరుదైన రికార్డు సొంతంచేసుకున్నాడు. రెండుదేశాలు అంటే న్యూజిలాండ్, నెదర్లాండ్స్ తరపున అంతర్జాతీయ క్రికెట్‌లో ఆడిన తొలి క్రికెటర్‌గా రికార్డులకెక్కాడు. మైకెల్ రిప్పన్ దక్షిణాఫ్రికాలోజన్మించాడు. చిన్నతనంలోనే కటుంబం నెదర్లాండ్స్‌కు వలసవెళ్లింది. ఇక రిప్పన్ నెదర్లాండ్స్‌లోక్రికెట్ ఓనమాలు నేర్చుకున్నాడు. 2012లో తొలిసారి కౌంటీ క్రికెట్ ఆడిన మైకెల్‌రిప్పన్ 2013లో నెదర్లాండ్స్‌తరపున అంతర్జాతీయ క్రికెట్‌లోకి వచ్చాడు. డచ్ జట్టుతరపున తొమ్మిది వన్డేలు, 18 టి20 మ్యాచ్‌ల్లోప్రాతినిధ్యం వహించాడు. అయితే ఇటీవలే కుటుంబంతో న్యూజిలాండ్‌లో స్థిరపడిన మైకెల్ రిప్పన్ స్కాట్లాండ్‌తో మ్యాచ్ సందర్భంగా కివీస్ తరపున డెబ్యూమ్యాచ్ ఆడాడు.

## జింబాబ్వే వికెట్ల కింగ్ సికిందర్ రజా





**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్‌లో జింబాబ్వే ఎవరూ ఊహించని టాలెంట్‌చూపిస్తోంది. క్వాలిఫయర్ మ్యాచ్‌ల్లో ఐర్లాండ్, స్కాట్లాండ్‌లపై గెలిచి సూపర్12కు అర్హత సాధించిన జింబాబ్వే పెద్దజట్లకు షాకిచ్చే ఆటతీరు కనబరుస్తోంది. దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దుకాగా పాకిస్థాన్‌పై ఒక్క పరుగు తేడాతో గెలుపొంది సంచలనం సృష్టించింది. జింబాబ్వే విజయాల్లో కీలకపాత్ర ఆజట్టు స్పిన్ ఆల్‌రౌండర్ సికందర్‌రజాది. టి20 ప్రపంచకప్‌లో జింబాబ్వే గెలిచిన మూడు మ్యాచ్‌ల్లో సికందర్ రజానే ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు. ఐర్లాండ్‌తో మ్యాచ్‌లో 48బంతుల్లో 82 పరుగులుచేసిన సికందర్ జింబాబ్వే 174/7 చేయడంలో కీలకపాత్రపోసించాడు. ఆమ్యాచ్‌లో మూడు ఓవర్లు బౌలింగ్‌చేసి 22 పరుగులిచ్చిన రజా ఒక వికెట్ తీసాడు. వెస్టిండీస్‌తో మ్యాచ్‌లో జింబాబ్వే ఓడినప్పటికీ రజా మూడు వికెట్లు తీసాడు. బ్యాటర్లు వైఫల్యంతో మ్యాచ్‌చేజారింది. స్కాట్లాండ్‌తోజరిగిన మ్యాచ్‌లో నాలుగుఓవర్లలో 20 పరుగులిచ్చి ఒక వికెట్‌తీసిన రజా బ్యాటింగ్‌లోనూ అదరగొట్టాడు. 23 బంతుల్లో 40 పరుగులుచేసి జట్టు విజయంలో కీలకపాత్రపోషించాడు. రజా దూకుడుగా ఆడటంతో 133 పరుగుల లక్ష్యాన్ని జింబాబ్వే 18.3 ఓవర్లలో ఛేదించింది. దక్షిణాఫ్రికాతో మ్యాచ్‌లో రజా డకౌట్‌కాగా ఆమ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో బ్యాటింగ్ విఫలం అయినా వరుస బంతుల్లో షాదాబ్, హైదర్ ఆలీని పెవిలియన్‌చేర్చిన సికిందర్ మరుసటి ఓవర్‌లో తొలిబంతికి షాన్‌మసూద్‌ను ఔట్‌చేసి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు.

# వాణిజ్యం

## మారుతి సుజుకి నికర లాభం రూ.2,062 కోట్లు

**ముంబై, అక్టోబరు 28:** భారతదేశపు అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకి బంపర్ లాభాలను సాధించింది. ఈ యేడాది రెండవ త్రైమాసికంలో నికర లాభం నాలుగు రెట్లు పెరిగి రూ.2,062 కోట్లకు చేరుకుంది. రూ.1,935 కోట్ల అంచనాలను అధిగమించింది. త్రైమాసికంలో ఆదాయం దాదాపు 46శాతం పెరిగి రూ.29,931 కోట్లకు చేరుకుంది. అనుకున్న అంచనాల కంటే రూ.29,558 కోట్ల కంటే ఎక్కువగా ఉంది. త్రైమాసికంలో మొత్తం అమ్మకాల పరిమాణం మునుపటి సంవత్సరం కంటే 36శాతం ఎక్కువగా ఉంది. అంటే నికరంగా 5,17,395 యూనిట్లు పెరిగింది. వడ్డీ, పన్నులు, తరుగుదల, రుణ విమోచన కంటే ముందు ఆదాయాలు మూడు రెట్లు పెరిగి 2,770 కోట్ల రూపాయలకు చేరుకోవడంతో కార్యాచరణ పనితీరు పూర్తిగా మెరుగుపడింది. అయితే ఈ యేడాది సమీక్షిస్తున్న త్రైమాసికంలో





ఆపరేటింగ్ మార్జిన్ 509 బేసిస్ పాయింట్లు 9.25 శాతానికి పెరిగింది. త్రైమాసికంలో కంపెనీ నిర్వహణ పనితీరులో కూడా మంచి మెరుగుదల కనిపించింది. ఈ త్రైమాసికంలో కంపెనీ మార్జిన్లు మంచి జంప్‌ను నమోదు చేశాయి. త్రైమా సిక ఫలితాల తర్వాత స్టాక్‌లో కూడా కొనుగోళ్లు కనిపించాయి. చివరి గంట ట్రేడింగ్‌లో ఈ షేరు 3శాతానికి పైగా పెరిగింది. అమ్మకాల శాతం ప్రకారం ముడిసరుకు ధర సంవత్సరానికి 390 బేసిస్ పాయింట్లు తగ్గింది. ఇతర ఖర్చులు 190 బిపిఎస్ తగ్గాయని కంపెనీ తెలిపింది. మెరుగైన వినియోగం, లాభదాయకత మెరుగుపడిన డిమాండ్ కారణంగా పెరిగిన విక్రయాలతో మంచి లాభాలను అందుకున్నారు.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 28:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం సెన్సెక్స్ 59,746.80 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 203.01 పాయింట్లు పెరిగి 59,959.85 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 49.85 పాయింట్లు లాభపడి 17,786.80 పాయింట్ల వద్ద నిలిచింది. మారుతి సుజుకి, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్, టైటాన్ కంపెనీ, కోటక్ మహీంద్ర బ్యాంకు, నెస్లే ఇండియా, హెచ్‌డిఎఫ్‌సి వంటి షేర్లు లాభపడ్డాయి. టెక్ మహీంద్రా, టాటా స్టీల్, సన్‌ఫార్మా, ఐసిఐసిఐ బ్యాంకు, ఎస్‌బిఐ, యాక్సిస్ బ్యాంకు, డాక్టర్ రెడ్డీస్, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు నష్టపోయాయి. భవిష్యత్తుపై సానుకూల వృద్ధి అంచనాల నేపథ్యంలో నారాయణ హృదయాలను





షేరు ఇంట్రాడేలో 9శాతానికి పైగా పెరిగింది. చివరకు 4.77 శాతం లాభపడి 766 రూపాయల వద్ద నిలిచింది. ఇన్ఫీబీమ్‌కు పేమెంట్స్ లైసెన్స్ ఇవ్వడానికి ఆర్‌బిఐ అంగీకరించింది. దీంతో కంపెనీ షేరు శుక్రవారం 19.72 శాతం పెరిగి 17.30 రూపాయలకు చేరింది. సెప్టెంబరు త్రైమాసికంలో బలమైన ఆర్థిక ఫలితాలను ప్రకటించిన టాటా కెమికల్స్ షేరు 4.73 శాతం క్షీణించి 1,132 రూపాయల వద్ద స్థిరపడింది.

## నిరాశపరచిన అమెజాన్ ఫలితాలు

**ముంబై, అక్టోబరు 28:** అమెరికాకు చెందిన ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ అమెజాన్ మూడవ త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసిక ఫలితాల్లో మార్కెట్ అంచనాలను అందుకోలేకపోయింది. అలాగే నాలుగో త్రైమాసికంలో స్వల్ప వృద్ధిని అంచనా వేసింది. దీంతో మార్కెట్ అనంతర ట్రేడింగ్‌లో ఆ కంపెనీ షేరు విలువ 13 శాతం మేర పడింది. ఈ క్రమంలో నియామకాలను కూడా తగ్గించుకోవాలని ఆ కంపెనీ చూస్తోంది. అమ్మకాల్లో క్షీణత, మాంద్యం భయాల





నేపథ్యంలో ఆ కంపెనీ ఈ నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే గూగుల్, మైక్రోసాఫ్ట్, మెటా సంస్థలు నియామకాలను తగ్గించుకుంటామని ప్రకటించడం విశేషం. మూడ త్రైమాసిక ఫలితాల్లో అమెజాన్ 127.10 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని ప్రకటించింది. ఆదాయం 19శాతం వృద్ధిని నమోదు చేసినప్పటికీ, వాల్‌స్ట్రీట్ అంచనాలు అందుకోలేకపోయింది. దీనికి తోడు నాలుగవ త్రైమాసికంలో రెవెన్యూ 140 బిలియన్ డాలర్ల నుంచి 148 బిలియన్ డాలర్ల మధ్య ఉండొచ్చని కంపెనీ అంచనా వేసింది. అనలిస్టుల 155.15 బిలియన్ డాలర్లు అంచనాలకు ఇది దూరంగా ఉండడం నిరాశపరిచింది. దీంతో షేరు విలువ కుంగింది. ఈ క్రమంలోనే కొన్ని వ్యాపారాల్లో నియామకాలను నిలిపివేయాలని అమెజాన్ నిర్ణయించింది. మూడు త్రైమాసికంలో మధ్యస్థాయి అమ్మకాలు నమోదు కావడం, విదేశీ కరెన్సీ ద్వారా ఎదురవుతున్న సవాళ్ల నాలుగో త్రైమాసికంపై ప్రభావం చూపనున్నాయని అమెజాన్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ బ్రెయిన్ ఒల్సావ్స్కీ చెప్పారు.

## ట్విట్టర్ మాజీ సిఇఒకు రూ.3.37 లక్షల కోట్లు !

**న్యూఢిల్లీ, అక్టోబరు 28:** ప్రపంచ బిలియనీర్, ఎలాన్ మస్క్ మైక్రో-బ్లాగింగ్ ప్లాట్‌ఫామ్ ట్విట్టర్‌ను సొంతం చేసుకున్నారు. అయితే ఈ డీల్‌ను పూర్తి చేసిన వెంటనే కీలక ఎగ్జిక్యూటివ్‌లపై వేటు వేయడం సంచలనం సృష్టించింది. 44 బిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.3.37 లక్షల కోట్లు టేకోవర్ డీల్ తర్వాత ట్విట్టర్ మాజీ సిఇఒ పరాగ్ అగర్వాల్, సిఎఫ్‌వో నెడ్ సెగల్, చీఫ్ లీగల్ ఆఫీసర్ విజయ గద్దె తొలగింపు తర్వాత భారీ మొత్తం అందుకోబోతున్నారు. ముఖ్యంగా భారత సంతతికి చెందిన పరాగ్ అగర్వాల్‌కు సుమారు 42 మిలియన్ డాలర్ల అత్యధిక చెల్లింపును అందుకోబోతోన్నారు. మొత్తంగా తొలగించిన టాప్ ఎగ్జిక్యూటివ్‌లకు 88 మిలియన్ డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది. ఐఐటి బాంబే, స్టాన్‌ఫోర్డ్ పూర్వ విద్యార్థి పరాగ్ అగర్వాల్ 2011లో ట్విట్టర్‌లో చేరారు. 2017 నుంచి ట్విట్టర్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసరుగా ఉన్న ఆయనకు గత యేడాది నవంబర్‌లో సిఇఒ నియమించింది కంపెనీ. 2021 నాటికి పరాగ్ మొత్తం పరిహారం 30.4 మిలియన్ డాలర్లు. కాగా ట్విట్టం స్వాధీనం తర్వాత ప్రపంచవ్యాప్తంగా ట్విట్టర్ సిబ్బందిలో 75శాతం లేదా 5,600 మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు గతంలో నివేదికలు పేర్కొన్నాయి. ట్విట్టర్ పునర్వ్యవస్థీకరణతో పాటు, ఉద్యోగులపై వేటు తప్పదనే అంచనాలొచ్చాయి. అయితే అలాంటిదేమీ లేదని ఇటీవల ట్విట్టర్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించిన సందర్భంగా మస్క్ ట్విట్టర్ ఉద్యోగులతో హామీ ఇచ్చారు. అయితే మస్క్ టేకోవర్, కీలక ఉద్యోగులపై వేటు తర్వాత ఉద్యోగులు ఇప్పటికీ ఆందోళన చెందుతున్నారు.



## 65% మెటా షేర్ల పతనం

**వాషింగ్టన్, అక్టోబరు 29:** సోషల్ మీడియా దిగ్గజం ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటా పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోంది. కంపెనీ వరుసగా రెండో త్రైమాసికంలోనూ తక్కువ ఆదాయాలను నమోదు చేయడంతో కంపెనీకి కష్టాలు మరింత పెరిగాయి. పైగా కంపెనీ ఆదాయం గతంతో పోలిస్తే 4 శాతం మేర తగ్గింది. ప్రస్తుతం ఇది 27.71 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇటువంటి పరిస్థితుల్లో మెటా షేర్లు వాల్‌స్ట్రీట్‌లో భారీగా పతనం అవుతున్నాయి. ఒక్కరోజే మెటా షేర్ ఏకంగా 25 శాతం పతనమైంది. దీంతో ఈ యేడాది కంపెనీ షేర్లు ఏకంగా 65 శాతం వరకు పతనం అయ్యాయి. కంపెనీ మార్కెట్ విలువ కూడా భారీగా ఆవిరై 67 బిలియన్ డాలర్లకుపైగా విలువ హరించుకు పోయింది. ఈ క్రమంలో మెటావర్స్‌పై కంపెనీ వృథా ఖర్చు చేస్తోందంటూ ఆల్టిమీటర్ కేపిటల్ సిఇఒ బ్రాడ్ గర్స్నెర్ మార్క్ జుకర్‌బర్గ్‌కు లేఖ రాశారు. దేశంలోని ప్రఖ్యాత ప్రైవేట్ రంగం బ్యాంకు కోటక్ మహీంద్రా హెడ్ ఉదయ్ కోటక్ ఫేస్‌బుక్‌పై తొలిసారిగా ట్విట్టర్‌లో స్పందించారు. కేవలం ఒక్కరోజు షేర్లు 25శాతం పతనమయ్యాయని, అమెజాన్ షేర్లు కూడా ఇదే దారిలో పయనిస్తాయన్నారు.



## ట్విట్టర్‌ను కైవసం చేసుకున్న మస్క్

**న్యూఢిల్లీ, అక్టోబరు 28:** టెస్లా అధినేత ఎలాన్ మస్క్ ప్రముఖ సామాజిక మాధ్యమం ట్విట్టర్‌ను కొనుగోలు చేసిన నేపథ్యంలో భారతప్రభుత్వం స్పందించింది. యజమానులు ఎవరైనా సరే, దేశ చట్టాలను అనుసరించాల్సిందేనని స్పష్టం చేసింది. యజమానులతో సంబంధం లేకుండా సామాజిక మాధ్యమ సంస్థలు అనుసరించాల్సిన నిబంధనలు, చట్టాలు అలాగే కొనసాగుతాయి అని ఐటి శాఖ సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ వెల్లడించినట్లు తెలిసింది. అలాగే ట్విట్టర్‌లో నిషేధం ఎదు ర్కొంటోన్న వారి గురించి ప్రభుత్వం ఏం ఆలోచిస్తుందని అడగ్గా, మంత్రి పరోక్షంగా స్పందించారు.



కొన్ని నెలల సంప్రదింపులు తర్వాత అతి త్వరలో సవరణ చేసిన కొత్త ఐటి నిబంధనలు విడుదల కానున్నాయని చెప్పారు. నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న నకిలీ వార్తలను ప్రసారం చేసేలా ఉన్న కొన్ని కంటెంట్లను, ఖాతాలను సామాజిక మాధ్యమం నుంచి తొలగించాలని ట్విట్టర్‌ను కేంద్ర ప్రభుత్వం ఈ రెండేళ్లలో పలుమార్లు ఆదేశించింది. అయితే వాటిని తొలగించేందుకు సామాజిక మాధ్యమం అంగీకరించడం లేదని కేంద్రం ఆరోపిస్తోంది. ఇది ప్రభుత్వం, సామాజిక మాధ్యమ సంస్థ మధ్య విభేదాలకు దారితీసింది. కాగా వివిధ పరిణామాల మధ్య ఎట్టకేలకు ఆ సంస్థ కొనుగోలు ప్రక్రియను మస్క్ పూర్తి చేశారు.

## సెంచరీ టెక్స్‌టైల్స్ నికర లాభం రూ.70కోట్లు

**న్యూఢిల్లీ, అక్టోబరు 28:** ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ఆదిత్య బిర్లా గ్రూప్ కంపెనీ సెంచరీ టెక్స్‌టైల్స్ అండ్ ఇండస్ట్రీస్ ఆకర్షణీయ ఫలితాలు సాధించింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన జులై-సెప్టెంబర్‌లో నికర లాభం 59శాతం పెరిగి రూ.70కోట్లకు చేరింది. గతేడాది ఇదే కాలంలో కేవలం 44 కోట్ల రూపాయలు ఆర్జించింది. మొత్తం ఆదాయం కూడా 1,034 కోట్ల రూపాయలు నుంచి 1,242 కోట్ల రూపాయలకు పెరిగింది. అయితే మొత్తం వ్యయాలు 972 కోట్ల రూపాయల నుంచి రూ.1125 కోట్లకు చేరాయి. కంపెనీ టెక్స్‌టైల్స్, పల్ప్, పేపర్, రియాల్టీ బిజినెస్‌లను నిర్వహిస్తున్న విషయం విదితమే.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot no B11 & B12, Industrial Park, Bellary Road, Anantapur. Phone :9848996402 Mail. vaartthaatp@gmail.com, RNI No. 70088/97, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.